RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 239 ఆదివారం, జనవరి 11 2026, పేజీలు - 8 వెల : 3/-

C2 తెలంగాణ వాస్తవ తెలంగాణ VASTHAVA TELANGANA DAILY

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిబయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్ గా నిలిచిన వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్నా వాస్తవ తెలంగాణ
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండల వారిగా,
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు,
యాడ్ ఎక్సెకుటీవ్స్(పురుషులు లేదా స్త్రీ) కావలెను

CONTACT 8499902850
www.vastavatelangana.com
vastavatelangana@gmail.com

# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో మోదీ

**అహ్మదాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీగుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌సోమ నాథ్ ఆలయంపై 1026లో తుర్కియే పాలకుడు గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల



ఓంకార ఉచ్చరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.ఆలయ పునరుద్ధరణకు 75 ఏళ్లుసర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్‌లో పేర్కొన్నారు.శౌర్య యాత్రసోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

# మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు

**హైదరాబాద్, జనవరి 10 :** తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి



చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురిం చడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. (శనివారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారాయన. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిది? అని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్.శ్వేతపత్రం విడుదల చేయాలి.'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలి. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోంది. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఇకపై సినిమా గోలకు నేను దూరమే

**హైదరాబాద్ :**సినిమా టికెట్ల ధరల పెంపు, చిత్ర పరిశ్రమ వ్యవహారాలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రభాస్ నటించిన "ది రాజాసాబు సినిమా టికెట్ల ధరల పెంపు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన స్పందించారు. ఇకపై సినిమా పరిశ్రమకు సంబంధించిన ఏ విషయంలోనూ తాను జోక్యం చేసుకోనని, ధరల పెంపునకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.ధరల పెంపుపై హైకోర్టు సీరియస్ రాజాసాబ్ సినిమా టికెట్ల



ధరలను పెంచుకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఉత్తర్వులు ఎలా ఇచ్చారని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మంత్రులు ఒకవైపు ధరలు పెంచమని చెబుతుంటే, అధికారులు వెనుక నుంచి మెమోలు జారీ చేయడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ న్యాయపరమైన వివాదం చర్చనీయాంశంగా మారిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఆ చేదు జ్ఞాపకమే కారణం సినిమా ఇండస్ట్రీకి తాను ఎందుకు దూరంగా ఉండాలనుకుంటున్నారో మంత్రి వివరిస్తూ పాత సంఘటనలను గుర్తు చేసుకున్నారు. "పుష్ప-2" సినిమా విడుదల సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆయన అన్నారు. ఆ వేడుకకు అనుమతి ఇచ్చినందుకు తాను ఇప్పటికీ బాధపడుతున్నానని, ఆ ఘటనలో గాయపడిన వారికి తన సొంత డబ్బులతో వైద్యం చేయించానని తెలిపారు. ఆ చేదు అనుభవం తర్వాతే సినిమా ఇండస్ట్రీ గొడవల్లోకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

**న్యూఢిల్లీ జనవరి 10:** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థికసాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారా మన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. (శనివారం) న్యూఢిల్లీలోని అశోకా హెటల్లో ప్రి బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ముఖ్యమైన అంశాలు:' తెలంగాణ ప్రభుత్వం తరపున, నా తరపున.. రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను.2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నాను.ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుంచి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది.రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము.విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను పరిమితుల నుంచి మినహాయించాలి. తెలం గాణలో ప్రస్తుతం 1000కి





పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశా లలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతుల తో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పా టు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము.కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము.ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది.దాదాపు రూ.1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి.తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము.

# గుజరాత్ ఎయిర్ పోర్ట్‌లో అమితాబ్ బచ్చన్‌కి తప్పిన ప్రమాదం



**గుజరాత్:** సూరత్ ఎయిర్ పోర్ట్‌లో బాలీవుడ్ మెగాస్టార్ అమితా బచ్చన్‌కు పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. సూరత్ విమానాశ్రయానికి అమితా బచ్చన్ చేరుకున్నప్పుడు, ఆయనను చూసేందుకు అభిమానులు ఒక్కసారిగా తరలివచ్చారు. ఆయన తన కారు వైపు వెళున్న సమయంలో కొంతమంది అభిమానులు అత్యుత్సాహంతో సెల్ఫీల కోసం ముందుకు దూసుకురావడంతో అక్కడ తోపులాట జరిగింది. జనాల ఒత్తిడితో ఎయిర్ పోర్ట్‌లోని ఒక భారీ అద్దం పగిలిపోయింది.ఈ సంఘటన జరిగే సమయానికి అమితా బచ్చన్ అద్దానికి సమీపంలో ఉన్నారు. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి, ఆయనను అప్రమత్తం చేసి సురక్షతంగా కారులోకి తరలించడంతో ప్రమా దం తప్పింది. ఒకవేళ ఆ అద్దం ఆయనపై పడి ఉంటే తీవ్రంగా గాయాలయ్యే అవకాశం ఉండేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనలో పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. అమితా బచ్చన్, తన స్నేహితుడు సునీల్ షాను కలవడానికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తమ అభిమాన హీరో ప్రమాదం నుంచి తప్పించుకున్న విషయం తెలిసి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందనౌపారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించౌఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు.గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలనౌ ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు.

# చలి తీవ్రతకు వణుకుతున్న ఢిల్లీ

**ఢిల్లీ :** చలి తీవ్రతకు దేశ రాజధాని ఢిల్లీ గజగజ వణికిపోతోంది. ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయిశనివారం ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. ఇప్పటి వరకూ ఈ సీజన్‌లో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రతలు అని భారత వాతావరణ శాఖ తెలిపింది.నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సీజన్ సగటు కంటే 2.7 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 4.2 డిగ్రీల సెల్సియస్, పాలంలో 4.5 డిగ్రీల సెల్సియస్, లోధి రోడ్డులో 4.7 డిగ్రీల సెల్సియస్, రిడ్జ్‌లో 5.3 డిగ్రీల సెల్సియస్, అయానగర్‌లో 4.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతకు నగరవాసులు వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.విమాన రాకపోకలపై ప్రభావం.మరికొన్నింటిని దారి మళ్లించారు.వెరీ పూర్ కేటగిరీలో గాలి నాణ్యత.ఢిల్లీలో గాలి నాణ్యత వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శనివారం ఉదయం నగరంలో గాలి నాణ్యత సూచిక 358గా నమోదైంది. నెహ్రూ నగర్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 426గా, ఆనంద్ విహార్‌లో 422, వివేక్ విహార్‌లో 408, సిరిఫోర్ట్‌లో 404గా గాలి నాణ్యత నమోదైంది. పట్పర్‌గంజ్ (400), ద్వారకా సెక్టార్-8లో (399), ఓఖ్లా ఫేజ్-2లో (398), జేఎల్ఎన్ స్టేడియంలో (394), ఆర్కేపురం, చాందినీ చౌక్ వద్ద (390), రోహిణిలో (372), పంజాబీ బాఘ్, ముంద్కాలో 368, అశోక్ విహార్ ప్రాంతంలో 359, బావనాలో 346, ఆయా నగర్‌లో 344, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు టర్మినల్-3 వద్ద (325), అలీపూర్ ప్రాంతంలో 302గా గాలి నాణ్యత సూచిక నమోదైంది.

# స్వదేశీ వస్తువులను మాతృభాషను ప్రజలు ప్రోత్సహించాలి

**న్యూ ఢిల్లీ :**స్వదేశీ వస్తువులకు, మాతృభాషకు ఉన్న ఔన్నత్యాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ మరోసారి నొక్కిచెప్పారు. ప్రజలు స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని, అలాగే ఇంట్లో మాతృభాషలోనే మాట్లాడాలని కోరారు. మనం ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే, ఆత్మనిర్భర్ ఏకైక మార్గమని అన్నారు. అయితే దాన్ని విజయవంతం చేయాడానికి ఏకైక మార్గం స్వదేశీ తెలిపారు. 2047 నాటికి భారత్? అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని, స్వదేశీ వస్తువులను తయారు చేయడానికి వ్యాపారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం రాజస్థాన్ జోధ్?పుర్?లో జరిగిన మహేశ్వరి గ్లోబల్ కన్వెన్షన్‌లో ఆయన ప్రసంగించారు."మనం అన్ని రకాల భాషలను నేర్చుకోవాలి, ఇది పురోగతికి అవసరం. కానీ మనం మన మాతృభాషను మర్చిపోకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలి. భారత సంస్కృతి, చరిత్ర గురించి వారికి తెలియజేయాలి. మాతృభాషతో పాటు అన్ని భాషలను నేర్చుకోవాలి. మహేశ్వరి సమాజానికి చెందిన దాతల జాబితా చాలా పెద్దది. దేశానికి అవసరమైనప్పుడల్లా దోహదపడిన సమాజం. వారు ఉద్యోగ అన్వేషకులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు. స్వాతంత్ర్యం తర్వాత రామాలయ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన మొదటి ఇద్దరు సోదరులు మహేశ్వరులు అనే వాస్తవం నుంచి సాంస్కృతిక పునరుజ్జీవనానికి వారి సహకారం ప్రాముఖ్యతను అంచనా వేయవచ్చు."



# మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని కిష్టాపూర్ – పూడూర్ సర్కిల్ పరిధిలో గల కెఎల్ఆర్ వెంచర్ లో మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నన్ను ఆదరిస్తున్న మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించి రుణం తీర్చుకుంటానన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిత్యం సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అనేక సంక్షమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. ఇక రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని, ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎవరి దమ్ము ఎంతుందో చూసుకుందామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్ కోల వెంకటేష్ శేఖర్ రెడ్డి బాబు యాదవ్ మాజీ కౌన్సిలర్ గణేష్ నర్సింగ్ గౌడ్ దయానంద్ యాదవ్ రాజ మల్లారెడ్డి పాల్గొన్నారు

# రేషన్ కార్డుదారులకు బ్యాగులు అందజేత





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి10** రేషన్ షాపుల్లో బియ్యం తెచ్చుకోవాలంటే సాధారణంగా వెంట బ్యాగు తీసుకెళ్తారు కానీ ఇప్పుడు అవసరం లేదు ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పర్యావరణహిత బ్యాగులు పంపిణీ చేయాలని నిర్ణయించింది అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని తాడు దాన్ పల్లి గ్రామం లో శనివారం గ్రామ సర్పంచ్ పామే నోళ్ల అంజమ్మ ఆధ్వర్యంలో రేషన్ కార్డుదారులకు బ్యాగులు అందజేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌలానా వార్డ్ మెంబర్స్ బాలరాజ్ రమేష్ భానుచందర్ ఫరీదా జయమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సుద్దలి రషీద్ అహ్మద్ జాఫర్ పద్మారావు శంకరమ్మ సుదర్శన్ పద్మారావు మానయ్య కాజా పాషా తదితరులు పాల్గొన్నారు,

# కుషాయిగూడ పాత మార్కెట్ లో ఆకస్మిక తనికీలు నిర్వహించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ విఠల్ నాయక్ డైరెక్టర్ పూర్ణ యాదవ్ మరియు జె ఎం ఎస్ కార్తీక్ తో కలిసి కుషాయిగూడ కూరగాయల పాతమార్కెట్ ను పరిశీలించారు. పాతమార్కెట్ లో కూరగాయల ఓల్ సెల్, కాంట దుకాణాలు లైసెన్స్ కలిగివుండాలని, లైసెన్స్ లేనివారు తప్పకుండా లైసెన్స్ తీసుకోవాలన్నారు. కుషాయిగూడ ప్రధాన రహదారిని ఆక్రమించకుండా వ్యాపారాలు కొనసాగించాలన్నారు. కుషాయిగూడ కూరగాయల పాతమార్కెట్ ఓల్ సేల్ మరియు కాంట వ్యాపార సముదాయాల సంఘం ప్రతినిధులు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్, జె ఎం ఎస్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం తమ మార్కెట్ టి జి పి ఐ ఐ సి స్థలం లో ఉందని, ప్రభుత్వం తమ వ్యాపార కళాపాలకు అనుకూలమైన స్థిరమైన స్థలం కేటాయించాలని వినతి పత్రం అందించారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ– కుషాయిగూడ కూరగాయల పాతమార్కెట్ ఓల్ సేల్ మరియు కాంట సముదాయాల వ్యాపారాలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను, ఉప్పల్ నియోజకవర్గ కాంగెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి వివరించి, వారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యాపారులు నాణ్యమైన కూరగాయలను ప్రభుత్వ ధరలకు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ కూరగాయల పాత మార్కెట్ కాంట మరియు హెూల్ సేల్ వ్యాపార సముదాయాల కమిటీ ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, సెక్రటరీ చేతుర్ల దేవేందర్ గౌడ్, మరియు సభ్యులు గణేష్ ముదిరాజ్ కొరెల్లి రాఘవేందర్ గౌడ్ శీలం తిలక్ యాదవ్ శీలం సన్నీ యాదవ్ దూసరి వెంకటేష్ అక్కమనేని ఆంజనేయులు,రాగిరి సాకేత్ గౌడ్, భీమ్ రాజ్ చారి పాల్గొన్నారు.

# హర్యానా రాష్ట్రంలో మ్యాజిక్ అండ్ ఆర్టు యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ అందుకున్న పెద్ద రామంచర్లకు చెందిన కొడెపాక మహేందర్

**- జర్నలిజం, సామాజిక సేవ కు తగిన గుర్తింపు..**

**- మ్యాజిక్ మరియు ఆర్ట్ యూనివర్సిటీ హర్యానా వారిచే పొందిన డాక్టరేట్..**

**- వడ్డెకొత్తపల్లి గ్రామంలో తొలి డాక్టరేట్ అవార్డు పొందిన ఏకైక వ్యక్తి..**




**: కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ నివాసం. జనగామ జిల్లా జనగామ మండలం పెద్దరామంచర్ల గ్రామానికి చెందిన వాస్తవ్యులు కొండపాక మహేందర్ జర్నలిస్ట్ మరియు సామాజిక సేవలో కొడెపాక మహేందర్ కు గౌరవ డాక్టరేట్ వరించింది. శనివారం హర్యానా రాష్ట్రంలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ లో జరిగిన డాక్టరేట్ అవార్డు పంపిణీ కార్యక్రమంలో అనేక రాష్ట్రాల నుండి గౌరవ డాక్టరేటు పట్టాను అందుకు న్నారు. అలాగనే తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురు సెలెక్ట్ అయ్యారు అందులో పెద్ద రామంచర్ల కు చెందిన కొడపాక మహేందర్ ఒకరు జర్నలిస్ట్ మరియు సామాజిక సేవ లో గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కొడపాక మహేందర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ మరియు సామాజిక సేవలో ఇంత గొప్ప గౌరవం దక్కడం ఎంతో గర్వకారణం అని, ఇది మా గ్రామ మరియు మండల ప్రజలకు అంకితమని అన్నారు.

# మెదక్ జిల్లా ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా : సింగి రామ్ రెడ్డి

**- మాజీ ఉప సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు రేణు కుమార్,సీనియర్ నాయకులు సింగి మహిపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు.**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా ఉప సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడిగా సింగీ రామ్ రెడ్డి ని ఎన్నుకున్నట్టు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ వ్యవస్థాపకుడు రాములు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు ఆయనకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా మాజీ ఉప సర్పంచులు ఫోరమ్ రేణు కుమార్,జిలా సీనియర్ నాయకులు సింగి మహిపాల్ రెడ్డి కృషి తో పదవి పొందటం సంతోషంగా ఉందని అన్నారు. సర్పంచ్ కందల రాజనర్సింహ వార్డు సభ్యులు సరిత మహిపాల్ రెడ్డి,మహమ్మద్ సలీం,బంటు వెంకటలక్ష్మ నాగరాజు,సాదు, సత్యనారాయణ,కందల జానకి జహంగీర్ బాబు,శిమిడి శ్రీకాంత్,మూల రత్నమాల సిద్ధి రాములు ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.

# తెలంగాణ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి,



**పటాన్చెరు,జ2 తెలంగాణ మరియు వాస్తవ తెలంగాణ** దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్సీ అంజిరెడ్డి సతీమణి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి నూతన క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ప్రారమాబించిన జ2 తెలంగాణ ఛానల్, మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై వార్త కథనాలు రాసి ప్రభుత్వాలకు ప్రజలకు వారదిగా ఉండాలని అన్నారు. అనంతరం ఛానల్, దినపత్రిక సీఈఓ చింతల రామకృష్ణ మాట్లాడుతూ జ2 తెలంగాణ,మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చేతుల మీదుగా ఆవిష్కరించిందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సింగి రాంరెడ్డి



**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఉపసర్పంచుల హక్కులను కాపాడేందుకు సంఘం తరపున ప్రతినిత్యం కృషి చేస్తానని రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు లావుడ్య రాములు నాయక్ అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచి సింగి రాంరెడ్డి కి శనివారం రోజున బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపసర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి పాలక వర్గంతో కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉపసర్పంచుల తరఫున నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు రేణుకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చెన్ బసప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శనివారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో బసప్ప కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నర్సింలు, రాజన్ సింగ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన పటాన్చెరు తాసిల్దార్ హరిబాబు



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల తహసిల్దారుగా బదిలీపై వచ్చిన శ్రీ హరిబాబు గారు.. శనివారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# ఓం నమః శివాయ పంచాక్షరి మంత్ర జప కార్యక్రమం

**- పాల్గొన్నా,ఎంపీ ఈటెల రాజేందర్..**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఓం నమః శివాయ పంచాక్షరి మంత్ర జప కార్యక్రమం భారతదేశం అంతటా అన్ని శివాలయాల్లో జరుగుతుంది.
1026వ సంవత్సరంలో భారత దేశంపై మహమ్మద్ గజని 17 సార్లు దండయాత్రలు చేసి దేశ సంపదను దోచుకొని, సోమనాథ దేవాలయంపై దాడి చేసి ఆలయ సంపదను లూటీ చేశాడు.అదేవిధంగా రేపు కీసర గుట్ట రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి విచేసి అభిషేకం, ఓంకార మంత్రాన్ని జపిస్తూ స్వామి వారికి పూజలు జరిపించిన మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు ఈటెల రాజేందర్అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి , సింగిరెడ్డి వెంకట్ రెడ్డి , కీసర మండల అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్, నాగారం బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, కార్యదర్శి పోతాం శెట్టి వెంకటేశ్వరరావు,మెట్టు కృష్ణ యాదవ్ , చిందశీ నాగేష్ , బిజ్జ శ్రీనివాస్ , రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్,కిషోర్ , అబ్రబోయిన జంగాలు, సత్యనారాయణ ముదిరాజ్, గోసుల శ్రీనివాస్, కోల మలేష్ యాదవ్, పండుగ మురళి, చంద్రమౌళి, బర్లపాటి ఆంజనేయులు, రవీందర్ యాదవ్, సందీప్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, కోల శ్రీనివాస్, మరియు ఉమ్మడి కీసర మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బాలల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని బాలల సదనాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి పిల్లల సౌకర్యాలు, విద్య, పోషకాహారం వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు వారికి అందిస్తున్న మెను నిత్యావసర వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల వారి సంక్షమం, ఉన్నత భవిష్యత్తుకు ఆసక్తిని, గమనించి అబశ్రీశ్రీ వారి అభివృద్ధికి చేదోడున అందించాలని సూచించారు. బాల సదన్‌లలో నివాసం, విద్య, ఆహార పదార్థాలు నిత్యవసర వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిపారు. వారి సమస్యలు, అవసరాలుతెలుసుకొని, .బాధ్యతతో చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలల సదనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించిన సిజిఆర్

**C2 తెలంగాణ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోవర్ధన రెడ్డి**






**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** C2 తెలంగాణ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం రోజు ప్రైమరీ స్కూల్ క్రీడా ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ నూతన క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, మా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి ప్రజాభిమానాన్ని చురగొన్న జ2 తెలంగాణ ఛానల్, మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక రాబోయే కాలంలో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా మరెన్నో వార్త కథనాలు రాసి ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా నిలవాలని ఆకాంక్షంచారు అనంతరం ఛానల్, దినపత్రిక సీఈఓ

# సాకేత్ కాలనీలో చారిత్రాత్మక న్యాయ తీర్పు






**మేడ్చల్ జిల్లా** కాప్ర మండలం ఎస్ఆర్డబ్ల్యూఏ కార్యదర్శి సురేష్ చంద్ర నటరాజన్ పదవిని పునరుద్ధరించిన కోర్టు.
కాప్రా మున్సిపాలిటీ పరిధిలో, జీహెచ్ఎంసీ హద్దుల్లోని సికింద్రాబాద్ ప్రాంతంలో ఉన్న సాకేత్ కాలనీ మరోసారి చరిత్ర సృష్టించింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి, అత్యధిక ఆదాయం కలిగిన కాలనిగా గుర్తింపు పొందిన సాకేత్‌లో కీలక న్యాయ తీర్పు వెలువడింది.మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా, కుషాయిగూడలోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కమ్ ఫ్యామిలీ కోర్టు నవంబర్ 11, 2025న ఇచ్చిన ఉత్తర్వులు కాలనీలో చర్చనీయాంశంగా మారాయి.సాకేత్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ( ఎస్ ఆర్ డబ్ల్యు ఏ)) తరఫున, తెలంగాణ రాష్ట్ర సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం--2001 (చట్ట సంఖ్య 35/2001) ప్రకారం నమోదు అయిన సంఘం దాఖలు చేసిన ఐఎ/04/2023లో ఓఎ చీశీ.609 పిటిషన్‌పై, సీపీసీ ఆర్డర్ 39 రూల్ 1 & 2 చదివి 151 కింద విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది.పిటిషనర్ అసోసియేషన్ సమర్పించిన అఫిడవిట్ ఆధారంగా విచారణ అనంతరం, ఎస్ఆర్డబ్ల్యూఏ కార్యదర్శిగా శ్రీ సురేష్ చంద్ర నటరాజన్ పదవిని కోర్టు పునరుద్ధరిస్తూ, ఆయన స్థితిని నిలబెట్టింది. అదేవిధంగా, పిటిషన్‌లో కోరిన మిగతా ప్రార్థనలను కోర్టు తిరస్కరించింది.ఈ తీర్పుతో సాకేత్ కాలనీలో న్యాయ పరంగా స్పష్టత ఏర్పడిందని, సంఘ కార్యకలాపాలకు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఉప్పల్ హాబ్సిగూడ డివిజన్ లో రజితా రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**పాల్గొన్నా, ఎమ్మెల్యే లక్ష్మరెడ్డి,రాజిరెడ్డి.**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడా లో రజిత రెడ్డి అధ్వర్యం లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదాన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మరెడ్డి . ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మరెడ్డి మాట్లాడుతూ..ముగ్గులు మన సంప్రదాయ కళలకు ప్రతీకలని, మహిళల సృజనాత్మకతను ప్రతిబింబించే గొప్ప వారసత్వమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సంస్కృతి పరిరక్షణకు తోడ్పడటంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొ న్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మా యొక్క ఫౌం డేషన్ మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాగిడి లక్ష్మరెడ్డి గారు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులుగా ప్రైజ్ మనీలు అందజేశారు. మహిళలు కళా-సంస్కృతి రంగాల్లో ముందు ఒడాలని ఆకాంక్షస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ముగ్గులు -- సంక్రాంతి సంబరాల్లో సంస్కృతి పరిమళం

**- బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి..**
**- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్./**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ లో. జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా ముగ్గుల పోటీ జరిగింది. ముగ్గులు కేవలం కళాకృతులు కాదు, భక్తి, సంప్రదాయం, సాంఘిక ఐక్యతను ప్రతిబింబిస్తాయి.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మాజీ ఎంపీపీ, ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మరియు విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.సంక్రాంతి పండుగ అంటే పంట పండిన ఆనందంతో పాటు, ఇంటి ముందు వేసే ముగ్గులు మన భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తాయి. ముగ్గులు కేవలం రంగుల అలంకారం మాత్రమే కాకుండా, శుభ్రత, శుభప్రదత, భక్తి భావనకు ప్రతిరూపంగా భావించబడతాయి.తెల్లని పిండితో వేసే ముగ్గులు ప్రకృతి పట్ల కృతజ్ఞతను వ్యక్తపరుస్తూ, ఇంటి వద్దకు సానుకూల శక్తిని ఆహ్వానిస్తాయని పెద్దలు విశ్వసిస్తారు. అంతేకాక, ముగ్గుల ద్వారా కళాత్మకత, ఓర్పు, సాంప్రదాయ విలువలు తరతరాలకు చేరుతాయి.ఇలాంటి సంప్రదాయాన్ని నిలబెట్టే ఉద్దేశంతో విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ, మహిళలు మరియు యువతలో సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంచినట్లు స్పష్టమైంది. ఈ కార్యక్రమం సంక్రాంతి పండుగకు మరింత ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవాన్ని చేకూర్చింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్త నాగ రమేష్ నాయుడు, గంగుల సునీత రెడ్డి, దుర్గ వాహిని జిల్లా సంయోజిక కృష్ణవేణి, జిల్లా కార్యదర్శి తాండూరు రమేష్, పిర్జాదిగూడ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కార్యకర్తలు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 2000 మంది కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా మైనంపల్లి పుట్టినరోజు వేడుకలు

**బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజాలు..**
**పాల్గొన్న వేలది మంది అభిమానులు..**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను మనోహరబాద్ మండలశీ కళ్లకల్ బంగారమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించరు.కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా హెూటల్ నుండి 2000 మంది కార్యకర్తలు, అభిమానులతో మధ్య ఎంతో కన్నుల పండుగల సాగిన వేడుకలు బంగారమ్మ ఆలయం వరకు బారి ర్యాలీ తీసి గజామలతో సత్కరించి చిట్కూల్ మహిపాల్ రెడ్డి తో పాటు నాయకులు మైనం పల్లి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి చిట్కూల మహిపాల్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులకు కేక్ తినిపించారు, కళాకారుల నృత్యాలు, పాటలతో కళ్ళకల్ గ్రామమశీత కార్యకర్తలు టైగర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి నినాదాలతో బంగారమ్మ ఆలయానికి చేరుకున్నరు అనంతరశీ వేద పండితులు వేణు శర్మ ఆద్వర్యంలో బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ర్యాలీ తో శంకరంపేట మండలశీ తన సొంత ఊరు కోరివిపల్లికి బయలుదేరాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు, , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# బాలాజీ నగర్ హనుమాన్ ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ

# పార్కు కబ్జాపై కాలనీవాసులకు అండగా నిలిచిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

- ప్రజా స్థలాలపై బడా నాయకుల కబ్జాలకు అడ్డుకట్ట
- బాలాజీ నగర్ పార్కును కాపాడుతాం





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పోచారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఉన్న శ్రీ కార్యసిద్ధి హనుమాన్ ఆలయంలో బాలాజీ నగర్ హనుమాన్ ఆలయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బుల్ల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బాలాజీ నగర్‌లోని పార్కు కొంతమంది బడా నాయకుల చేత కబ్జాకు గురయ్యే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఏనుగు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందజేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజల కోసం కేటాయించిన పార్కులు, ఓపెన్ ప్లేస్‌లను కబ్జా చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని మండిపడ్డారు. గతంలో ఏకశీల కాలనీలో ప్రజలతో కలిసి రోడ్డెక్కి ధర్నా చేసి న్యాయం సాధించినట్టే, బాలాజీ నగర్ పార్కు విషయంలో కూడా అవసరమైతే ఉద్యమ స్థాయిలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కాలనీ వాసుల ఐక్యతే అసలు బలం అని పేర్కొన్న ఆయన, ప్రజా స్థలాలను కబ్జా చేసే ఎవరైనా సరే -- ఎంత పెద్ద నాయకుడైనా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత తాను తీసుకుంటానని ఘాటుగా హెచ్చరించారు. బాలాజీ నగర్ ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని, పార్కు స్థలాన్ని కాపాడే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేయడంతో కార్యక్రమం రాజకీయంగా స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో కొర్రముల బిజెపి సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్, మెడగొని ధనుష్ నాయుడు సత్యనారాయణ మరియు బాలాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షుడు ఆరోజు శ్రీనివాస్ చారి, జనరల్ సెక్రటరీ సిద్ధార్థ గొల్లపల్లి, జాయింట్ సెక్రెటరీ గడ్డం మారుతి, పండ్యాల దేవేందర్ రెడ్డి, ధారావత్ శ్రీనివాస్, పడకండి లింగాచారి, జానకి , శరత్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి కాలనీవాసులు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# టైగర్ మైనంపల్లి కి గజమాలతో ఘన స్వాగతం పలికిన చిట్కూల మహిపాల్ రెడ్డి

- మైనంపల్లి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న వేలాది మంది అభిమానులు.
- బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజాలు







**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను మనోహరబాద్ మండలశీ కళ్లకల్ బంగారమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించరు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా హెూటల్ నుండి 2000 మంది కార్యకర్తలు, అభిమానులతో మధ్య ఎంతో కన్నుల పండుగల సాగిన వేడుకలు బంగారమ్మ ఆలయం వరకు బారి ర్యాలీ తీసి గజామలతో సత్కరించి చిట్కూల్ మహిపాల్ రెడ్డి తో పాటు నాయకులు మైనం పల్లి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి చిట్కూల మహిపాల్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులకు కేక్ తినిపించారు, కళాకారుల నృత్యాలు, పాటలతో కళ్ళకల్ గ్రామమశీత కార్యకర్తలు టైగర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి నినాదాలతో బంగారమ్మ ఆలయానికి చేరుకున్నరు అనంతరశీ వేద పండితులు వేణు శర్మ ఆద్వర్యంలో బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ తో శంకరంపేట మండలశీ తన సొంత ఊరు కోరివిపల్లికి బయలుదేరాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# 2000 మంది కార్యకర్తలు. అభిమానుల మధ్య ఘనంగా మైనంపల్లి పుట్టినరోజు వేడుకలు

- బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజాలు
- పాల్గొన్న వేలది మంది అభిమానులు.





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను మనోహరబాద్ మండలశీ కళ్లకల్ బంగారమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించరు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా హెూటల్ నుండి 2000 మంది కార్యకర్తలు, అభిమానులతో మధ్య ఎంతో కన్నుల పండుగల సాగిన వేడుకలు బంగారమ్మ ఆలయం వరకు బారి ర్యాలీ తీసి గజామలతో సత్కరించి చిట్కూల్ మహిపాల్ రెడ్డి తో పాటు నాయకులు మైనం పల్లి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి చిట్కూల మహిపాల్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులకు కేక్ తినిపించారు, కళాకారుల నృత్యాలు, పాటలతో కళ్ళకల్ గ్రామమశీత కార్యకర్తలు టైగర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి నినాదాలతో బంగారమ్మ ఆలయానికి చేరుకున్నరు అనంతరశీ వేద పండితులు వేణు శర్మ ఆద్వర్యంలో బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ తో శంకరం పేట మండలశీ తన సొంత ఊరు కోరివిపల్లికి బయలుదేరాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# జూదం (హెడ్ అండ్ టెయిల్) ఆడుతున్న ఆరుగురు అరెస్ట్ -- నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

- జిల్లా ఎస్పీ . శ్రీనివాస రావు,



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** శనివారం నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ .శ్రీనివాస రావు, ఆదేశాల ప్రకారం, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి బృందం మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం, కోత్తపల్లి గ్రామ శివారు పరిధిలోని అనంతపద్మనాభస్వామి దేవాలయం సమీపంలో అక్రమంగా హెడ్ అండ్ టెయిల్ జూదం ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. వారు అరిగెల్ల చిన్ని, బందెల గోపాల్, ఉప్పరి వీరేశం, ఉప్పరి రమేష్, సాలె రాములు, నాగజోలా రమేష్. నిందితుల నుండి రూ. 31,433/- నగదు మరియు 05 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు మరియు నిందితులను పాపన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారికి తదుపరి దర్యాప్తు మరియు చట్టపంమైన చర్యల నిమిత్తం అప్పగించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ. శ్రీనివాస రావు, మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచబోమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం, పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో తప్పుదారులను ఎంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# జవహర్ నాగర్ లో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ సూచన మేరకు బిజెపి జవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో అభిషేకం తో ప్రత్యేక పూజ నిర్వహించి ఓంకార శివనామస్మరణ మంత్రం జపిస్తూ భజన నిర్వహించడం జరిగింది. క్రీ.శ. 1026 జనవరిలో గజనీ మహమ్మద్ సోమనాథ్ ఆలయంపై దాడి 2026 నాటికి ఈ విషాద ఘట్టానికి సరిగ్గా 1,000 ఏళ్లు పూర్తవుతున్నాయి, స్వాతంత్ర్యం తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో ఆలయాన్ని పునర్నిర్మించారు. 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. ఆ పునరుద్ధరణ జరిగి 2026 నాటికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. సోమనాథ్ కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదని, అది భారతదేశం యొక్క ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జవహర్ నగర్ లోని రాష్ట్ర బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కుర్ర పుణ్యరాజు, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరారి బాబు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, కార్యదర్శి మాధవి, సీనియర్ నాయకులు బల్లి చంద్రమౌళి, మాజీ బీజేవైఎం అధ్యక్షులు రామ్ నాయక్, స్థానిక బిజెపి ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, కోశాధికారి కోమాకుల రాజు, బిజెపి మాజీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ పటేల్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాఘవేంద్ర చారి, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మ రెడ్డి, మరియు భవాని, ఝాన్సీ , 549వ బూత్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, బిజెపి కార్యవర్గ సభ్యులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ లో సోమనాథ్ స్వాబిమాన్ పర్వ్ కార్యక్రమం

- దేశమంతా శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ బీజేపీ అద్వర్యం లో స్వాబిమాన్ పర్వ్ కార్యక్రమం మేడ్చల్ రూరల్ అధ్యక్షులు బొద్దు శ్రీనివాస్సూచన మేరకు 1026వ సంవత్సరంలో భారత దేశంపై మహమ్మద్ గజని 17 సార్లు దండయాత్రలు చేసి దేశ సంపదను దోచుకొని, సోమనాథ దేవాలయంపై దాడి చేసి ఆలయ సంపదను లూటీ చేశాడు. ఈ చారిత్రక ఘటనకు 2026 నాటికి 1000 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ఈరోజు, మన దమ్మాయిగూడ డివిజన్ లో శశాంక్ ఎంక్లేవ్ కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలి సంపద యాదవ్ ,తడిక కృష్ణ ,ధర్మేందర్, సురేందర్ రెడ్డి, చక్రపాణి , వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సోమయాజులు , శ్రీనాథ్ శర్మ, రామకృష్ణ ,సుధాకర్ ,ఈశ్వర్ ,మరియు బిజెపి సీనియర్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

# ఘణంగా రాష్ట్ర నాయకులు మైనం పల్లి హనుమంతు రావు పుట్టిన రోజు వేడుకలు

- ప్రాంగణం అంతా ఆటపాటలతో దద్దరిల్లింది
- బతికినంత కాలం పేదవాడి కి అండగా ఉంటా






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు**
మెదక్ జిల్లా. చిన్న శంకరంపేట్ మండలం స్వగ్రామం లో కొర్విపల్లి గ్రామంలో తాను స్వయంగా నిర్మించిన దుర్గా భవాని మాత ఆశీస్సులు తీసుకొని పక్కనే ఏర్పాటు చేసిన వేదిక వద్దకు కుటుంబ సభ్యుల సమేతంగా వచ్చి వేద పండితులు ఆశీర్వాదం అందించారు అనంతరం క్రిస్టియన్ మరియు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు మైనం పల్లి హనుమంతు రావు శత వసంతాల పుట్టిన రోజులు చేసుకోవాలని ప్రార్థనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి కాకుండా మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బారీ సంఖ్యలో సుమారు 300 కార్లతో బయలు దేరి స్వగ్రామం చేరుకుని 60 కేజీల కేక్ కట్ చేశారు అనంతరం మైనం పల్లి హనుమంతు రావు మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జయ జయ ధ్వానాలతో వేదిక వద్దకు కుటుంబ సభ్యులతో చేరుకున్నారు పేదవాడి కష్టం తన కష్టం గా భావించే మహెూన్నత వ్యక్తి కావడంతో అశేషంగా బారీ సంఖ్యలో వచ్చారు. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పని చేస్తానని తనకు అధికారం ముఖ్యం కాదని ప్రజాసేవ ముఖ్యమని అన్నారు. ఎవరైన ఏ సమస్య ఉన్న తనను సంప్రదించగలరని అన్నారు జనం అధిక సంఖ్యలో రావడం తో జిల్లా పోలీసు అధికారులు బారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ శాసన సభ్యులు మైనం పల్లి రోహిత్ రావు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచారు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్ జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఆవుల గోపాల్ రెడ్డి జిల్లా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు చిట్కాలు మహిపాల్ రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అధికారుల బదిలీపై మంత్రి కోమటిరెడ్డి ఏం చెప్పారంటే



**హైదరాబాద్, జనవరి 10:** మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం అవడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అబండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.అప్పుడే సగం చనిపోయా. ఇబ్బంది పెట్టొద్దు.రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు.సినిమా టికెట్ల ధరల పెంపుపై.సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.అవసరమైతే హెలికాప్టర్‌లో తరలిస్తాం. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జ్ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# భూ భారతి పేరుతో ఏజెంట్ల దందా ఏకంగా



**జనగామ, జనవరి 10:** గతంలో ధరణి.. ప్రస్తుతం భూ భారతి.. పేరు ఏదైతేనేం వారి వసూళ్లకు అంతు ఉండదు. తాము చేసిందే స్లాటు, చెప్పిందే రేటు అన్నట్లుగా వైఖరి ఉంటుంది. డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు, మీ సేవా కేంద్రాలు. చేసే పని ఒకటే అయినా వసూళ్లలో మాత్రం ఎవరి తీరు వారిదే. భూముల క్రయ విక్రయాల్లో వారిదే కీలకం. అధికారులకు, క్రయవిక్రయదారులకు వారదిగా ఉంటూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూ భారతి పోర్టల్ ద్వారా అక్రమాలకు పాల్పడ్డ వైనం జిల్లాలో వెలుగుచూడగా స్లాట్ బుకింగ్ కేంద్రాలు, మీసేవా కేంద్రాల్లో వసూళ్లు, వాటి పని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.అమాయకులే లక్ష్యంగా..భూముల క్రయ విక్రయాలకు వచ్చే అమాయకులు, అవసరార్థులే లక్ష్యంగా కొందరు డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు అక్రమ దందాకు తెరలేపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూముల క్రయవిక్రయాలు జరగాలంటే మొదటగా తమకు అనుకూలమైన తేదీలో స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ స్లాట్‌లను సొంతంగానూ చేసుకునే అవకాశం ఉంటుంది. కానీ, చాలా మందికి అవగాహన లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లను, మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. వీరు స్లాట్ బుక్ చేసి డాక్యుమెంట్ ఫైల్ తయారు చేసి తహసీల్దార్ వద్దకు పంపిస్తారు. తహసీల్దార్ దీనిని పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. కాగా, ఈ పనికి మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రూ.200 చొప్పున తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని చోట్ల మీసేవా కేంద్రాల్లో జీఎస్టీ, ఇతర ట్యాక్స్‌ల పేరుతో రూ.300 వరకు తీసుకుంటుండగా ప్రైవేటుగా పెట్టుకున్న స్లాట్ బుకింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రం రూ.1000 నుంచి రూ. 1500 పైనే తీసుకుంటున్నా రన్న ప్రచారం ఉంది.జిల్లాలో కొన్ని చోట్ల స్లాట్ బుకింగ్ ఏజెంటు చలాన్ రశీదులను ఎడిట్ చేసి ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నా రన్న ప్రచారం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీకి సంబంధించిన ప్రింట్ అవుట్ తీసిన తర్వాత ఉదాహర ణకు దానిపై రూ.10వేలు ఉంటే దానిని స్కాన్ చేసి రూ.20 వేలుగా మార్చి తిరిగి ప్రింట్ తీసి ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీల ఛార్జీలపై పూర్తిగా అవగాహన లేని వారి విషయంలో ఈ విధంగా వ్యవహరి స్తున్నారని తెలుస్తోంది. దీనితో పాటు ఆధార్ కార్డులో తప్పిదా లున్నాయని, వాటిని సరిచేయాలంటే ఎక్కువ డబ్బులు కావాల ంటూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమ ంలో కొన్ని చోట్ల తహసీల్దార్ల పేర్లు చెప్పి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి స్లాట్ బుక్ అయితే ఆ రోజుకు రిజిస్ట్రేషన్ జరగాల్సిందే. లేనిపక్షంలో స్లాట్ రద్దవుతుంది. స్లాట్ రద్దు అయి ుతే ఒకసారి చెల్లించిన రిజిస్ట్రేషన్ చార్జీలు తిరిగి రావు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు క్రయ విక్రయదారులను భయపెట్టి మరీ అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ ఆగుతుందన్న భయంతో అడిగినంత ఇస్తున్నారన్న ప్రచారం ఉంది. ఒక్కో డాక్యుమెంట్ బయటకు రావాలంటే కొందరు ఏకంగా రూ.3000 వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# టార్గెట్ మున్సిపోల్స్ బీఆర్ఎస్ ప్రత్యేక కార్యాచరణ



**హైదరాబాద్, జనవరి10:** తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాల వారీగా వరుస సమీక్షలతో కేడర్‌లో జోష్ నింపుతున్నారు. ఈ క్రమంలోనే పట్టణ ప్రాంతాల్లో తన పట్టును నిరూపించుకోవడానికి బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. కేటీఆర్ పర్యటనలతో గులాబీ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.టార్గెట్ మున్సిపోల్స్. .మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోంది. కేటీఆర్ వరుస సమీక్ష సమావేశాలు మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పట్టు సాధించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా కేటీఆర్ నేరుగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయి నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.సన్నాహక సమావేశాలు. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక సమస్యలు, పార్టీ బలాబలాలపై కేటీఆర్ చర్చిస్తున్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఇప్పటికే కీలక నేతలు, మాజీ ఎమ్మెల్యేలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలను ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో (శనివారం) సమావేశం కానున్నారు. కీలక నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలిపై కీలక సూచనలు ఇవ్వనున్నారు.కాంగ్రెస్ పాలనపై అస్త్రాలు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించుకుంది. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులకు ఖర్చు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకో వాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ భగీరథ, పలు పథకాల నిర్వహ ణను కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శిస్తున్నా రు.పంచాయతీ ఎన్నికల స్ఫూర్తితో.. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుదా రులు మంచి ఫలితాలు సాధించారని, అదే ఊపును మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ఓటర్లు ఎప్పుడూ అభివృద్ధిని కోరుకుంటారని తమవైపే ఉంటారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భావిస్తున్నారు.

# డ్రగ్ కంట్రోల్ హెచ్చరిక పిల్లలకు ఈ సిరప్ వాడకండి




**హైదరాబాద్:** తెలంగాణలో పిల్లల ఆరోగ్యం విషయంలో ఆందోళన కలిగించే పరిణామం వెలుగులోకి వచ్చింది. చిన్నారుల్లో అలర్జీ, దురద, జలుబు చికిత్స కోసం విస్తృతంగా వాడుతున్న ‘ాశ్రీఎశీత్‌-ఖఱఅ సిరప్ వాడకాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సూచించింది. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రసాయన పరీక్షల్లో ఈ మందులో ప్రమాదకరమైన ఎథిలీన్ గ్లైకాల్ పదార్థం అధికంగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.ఈ మందు ప్రత్యేకంగా ాూ-24002 అనే బ్యాచ్‌లో సమస్య ఉన్నట్లు గుర్తించారు. బీహార్‌లోని హాజీపూర్‌లో ఉన్నఈ సిరప్‌ను తయారు చేసింది. ల్యాబ్ టెస్టులో ప్రమాదకర రసాయనం మమేరులో ఉన్నట్లు గుర్తించడంతో కుజణూజూ అత్యవసర నోటీసు పంపింది.దీనితో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు రాష్ట్రంలోని అన్ని ఫార్మసీలు, మెడికల్ స్టోర్లు, ఆసుపత్రులకు స్టాప్ యూజ్ నోటీస్ జారీ చేశారు. ఈ బ్యాచ్ సిరప్‌ను వెంటనే విక్రయం నిలిపివేయాలని, ఉన్న స్టాక్‌ను సంస్థకు తిరిగి తీసుకునే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూటర్లు, హోల్‌సేలర్లు స్టాక్‌ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.సాధారణంగా పిల్లలలో మంట, దురద, అలర్జీ వల్ల వచ్చే జలుబు వంటి సమస్యలకు ఈ సిరప్ ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. కానీ ఇందులోని ఎథిలీన్ గ్లైకాల్ అనే రసాయనం శరీరంలో చేరితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంది. చిన్నారులకు ఇది మరింత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అధికారులు ప్రజలకు సైతం సూచనలు జారీ చేశారు. ఇళ్లలో సిరప్ ఉంటే వెంటనే వాడకం నిలిపివేయాలని, షాప్‌లు లేదా ఆసుపత్రుల్లో కనిపిస్తే సంబంధిత ఫార్మసిస్ట్‌లకు లేదా డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు అవసరమైతే వైద్యుల సలహా తీసుకుని పిల్లలకు ప్రత్యామ్నాయ మందులను మాత్రమే వాడాలని సూచించారు.

# దగ్గుబాటి కుటుంబంపై తప్పుడు వార్తలు రాస్తే చర్యలు తప్పవు



**హైదరాబాద్,** దగ్గుబాటి కుటుంబంపై వచ్చిన తప్పుడు వార్తలను ప్రముఖ నిర్మాత డి.సురేశ్ బాబు ఖండించారు(. ఈ నెల 2న న్యాయ స్థానంలో హాజరు కావాలన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాలను వక్రీకరించి ఇలాంటి కథనాలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. తాను వ్యక్తిగతంగా హాజరు కానవసరం లేదని కోర్టు ఇప్పటికే వెల్లడించిందని పేర్కొన్నారు. నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీకి ఎలాంటి కారణాలూ లేవని న్యాయస్థానం తెలిపిందని చెప్పారు సురేశ్ బాబు.ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురితం కావడంపై సురేశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ‘సంచలనాత్మక కథనాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం ఆవేదన కలిగిస్తోంది. ఇలాంటి తప్పుడు ప్రచురణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం’ అని ఆయన హెచ్చరించారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకముందని స్పష్టం చేశారు. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అధికారిక రికార్డులు పరిశీలించాలని ఈ సందర్భంగా నిర్మాత విజ్ఞప్తి చేశారు. ఎక్కడా తమకు నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేస్తామని చెప్పలేదని చెప్పుకొచ్చారు. గతంలోనూ.2017లో టాలీవుడ్ డ్రగ్స్ కేసు సమయంలోనూ.. తన కొడుకులు రానా, అభిరామ్‌లకు డ్రగ్స్ కేసులో ప్రమేయం ఉన్నట్టు పుకార్లు రాగా.. నాడు వాటిని కొట్టిపారేశారు సురేశ్ బాబు. అలాగే భూ వివాదాలపైనా కొన్ని వార్తలు రాగా.. అవి తమ వ్యక్తిగత సమస్యలనీ.. వాటిని బహిరంగంగా చర్చించకుండా వ్యక్తిగతంగా పరిష్కరించుకుంటామని, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారాయన. మొత్తంగా.. దగ్గుబాటి కుటుంబంపై వచ్చే ఊహాగానాలు, తప్పుడు వార్తలను సురేశ్ బాబు ఎప్పటికప్పుడు ఖండిస్తూ, నిజానిజాలను వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇది ప్రజా పాలన కాదు పనికిమాలిన పాలన
## రేవంత్ పాలనపై నిరుద్యోగుల ఆగ్రహం



**హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు పాలనపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డిది ప్రజాపాలన కాదని, పనికిమాలిన పాలన అని మండిపడుతున్నారు. ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కారు నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ.. ఇవాళ నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు. చిక్కడపల్లి నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు ర్యాలీ నిర్వహించాలని భావించారు.ఈ క్రమంలో చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ నుంచి నిరుద్యోగులు బయలుదేరకముందే పోలీసులు వారిని గేటులోపలికి పంపి తాళం వేశారు. దాంతో నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ఆ పార్టీ హైకమాండ్‌పైన మండిపడ్డారు. మమ్మల్ని నమ్మించి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ ఒక 420, ఆయనొక చెల్లని పైసా అని, తమను దగా చేశాడని విమర్శలు గుప్పించారు.కోదండరామ్ కూడా మంచోడు అనుకున్నామని, వాళ్ళు తమను వాడుకుని పదవులు పొందారని ఆరోపించారు. బల్మూరి వెంకట్ పెద్ద దొంగ అని, ‘పుస్తకాలు పక్కన పెట్టి మాకు సపోర్ట్ చేయండి.. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం’ అని చెప్పి మోసం చేశాడని విమర్శించారు.

# రాజేంద్రనగర్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు

**హైదరాబాద్:** శివారు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను విభజించి తీసుకొస్తున్న కార్పొరేషన్లను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాటేదాన్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్‌లో డివిజన్లు, జోన్లు, హైదరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు మజ్లిస్ పార్టీకి అనుకూలంగా ఉండేలా చేస్తోందన్నారు. ఈ విధానాన్ని బీజేపీ తీవ్రంగ వ్యతిరేకిస్తోందన్నారు. మైలార్‌దేవుపల్లి డివిజన్‌ను రెండుగా చీల్చి మజ్లిస్‌కు అనుకూలంగా మార్చారన్నారు. నాలుగు డివిజన్లు కావాల్సిన శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లు మాత్ర మే చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రాంతాలను కలిపి రాజేంద్రనగర్ జోన్‌గా చేసి, సైబరాబాద్‌లో కలపాల్సింది పోయి హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడానికి కుట్ర చేస్తున్నారన్నారు. అది మజ్లిస్ పార్టీకి అనుకూలం కోసమే చేస్తున్న కుట్ర అని గుర్తు చేశారు.300 డివిజన్లను ఒకే కార్పొరేషన్‌గా ఉంచాలని, లేని పక్షంలో 100 డివిజన్ల చొప్పున మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మజ్లిస్ పైన అంత ప్రేమ ఉంటే 100 డివిజన్లతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారికి అప్పజెప్పాలన్నారు. అలా కాకుండా రాజేంద్రనగర్ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్లు హైదరాబాద్‌లో కలుపుతున్నా, పోలీస్ డివిజన్లను హైదరాబాద్‌లో కలిపినా నోరు మెదపని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మనకు అవసరమాని ప్రజలను ప్రశ్నించారు.

# చేనేత కార్మికుల సంక్షమాన్ని విస్మరించిన ప్రభుత్వం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షమాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో చేనేత రుణమాఫీ, చేనేత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి చేనేత సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరాయి. దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్ష శిబిరాన్ని బూర నఅబశ్రీశ్రీర్సఅబశ్రీశ్రీయ్య గౌడ్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి చేనేత కార్మికులు పెద్ద స్ఫూర్తినిచ్చారన్నారు. చేనేత కార్మికుల సంక్షమం కోసం అంకితభావంతో కృషి చేసిన వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, మంత్రి పదవిని, ఆస్తిని, సొంత ఇంటిని త్యాగం చేశారని గుర్తు చేశారు. చేనేత కళాకారులు పారిశ్రా మికవేత్తలుగా ఎదగాలని, కులవృత్తులు కుటీర పరిశ్రమలుగా కావాలన్నారు. కార్మికుల హక్కులు, సంక్షమ పథకాలు, సంక్షమం కోసం యాచించడం కాదు శాసించడం కావాలన్నారు.చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.33 కోట్లు ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. చేనేత రుణమాఫీ, చేనేత భరోసా, త్రిఫ్ట్ స్కీం పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని, 12 సంవత్సరాలు గడిచినా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, బలోపేతం చేయాలని ఆయఅబశ్రీశ్రీన డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయకపోతే హైదఅబశ్రీశ్రీరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చేనేత వర్గాలకు భరోసాని ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఎన్నికల్లో ప్రభుత్వం మెడలు వంచేలా తగిన బుద్ధి చెప్పాలని ఆయఅబశ్రీశ్రీన పిలుపునిచ్చారు.

# సంక్రాంతి జోష్ నగరంలో ట్రాఫిక్ రష్



**హైదరాబాద్, జనవరి 10:** సంక్రాంతి పండుగ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో భాగ్యనగర పరిసర రహదారులన్నీ ట్రాఫిక్ జామ్‌తో కిటకిటలాడుతున్నాయి. నేడు రెండో శనివారం, రేపు ఆదివారం కావడంతో.. పండుగకు ముందే ప్రయాణికులు ఊర్లకు వెళ్తుండటమే ఈ రద్దీకి ప్రధాన కారణం. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై(చీఎ-65) వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. మరీ ముఖ్యంగా ఓవైపు ఔటర్ రింగ్ రోడ్(ూ==) వద్ద వాహనాలు బారులు తీరగా.. మరోవైపు పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఉదయం నుంచీ వెహికిల్స్ క్యూ కట్టాయి. పెద్ద కాపర్తి నుంచి వెలిమినేడు వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.సాధారణంగా.. పంతంగి టోల్‌ప్లాజా మీదుగా రోజుకు సుమారు 35వేల నుంచి 40వేల వరకూ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే.. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే సుమారు 65 వేల వెహికిల్స్ ఆ మార్గంలో పరుగులు పెట్టాయి. ఇక.. నేడు ఈ రద్దీ మరింత పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో వాహనాల రద్దీని నియంత్రించేందుకు టోల్‌ప్లాజా సిబ్బంది సహా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇంత పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అవ్వడానికి ప్రధాన కారణాలు రోడ్డు ఇరుకుగా ఉండటం, సంక్రాంతి సందర్భంగా వాహనాల రద్దీ భారీగా పెరగడం. అదనంగా.. పెద్ద కాపర్తి దగ్గర జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులూ ట్రాఫిక్‌ను మరింత తీవ్రతరం చేశాయి. అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి రోడ్లు విస్తరించినప్పటికీ, పండుగ సీజన్ రద్దీ ముందు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.మరోవైపు.. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లోనూ వాహనాల రద్దీ పెరిగింది. హైవే సర్వీస్ రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులు నెమ్మదిగా రాకపోకలు సాగిస్తున్నారు. అటు.. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాలతో కీసర టోల్‌ప్లాజా కిటకిటలాడుతోంది.

## విజయవాడ ప్రభుత్వాస్పత్రికి రాజ్ కసిరెడ్డి



**విజయవాడ, జనవరి 10:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో (లిక్కర్ స్కామ్) కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మద్యం కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న రాజ్ కసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే కొద్దిరోజులుగా ఆయన ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్య చికిత్స నిమిత్తం జైలు అధికారులు ఆయనను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా విచారణల సమయంలో రాజ్ కసిరెడ్డిని అక్కడికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించిన సంగతి తెలిసిందే.ఇక ఇదే కేసులోని మరో నిందితుడు.. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా వెరికోజ్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్నారు. దీంతో ఆయన్ను చికిత్స కోసం మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు కూడా విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కోర్టు ఆదేశాల మేరకు వైద్య చికిత్సలు కొనసాగుతున్నాయి. మరోవైపు లిక్కర్ స్కామ్ కేసులో సిట్, ఈడీ మరింత లోతుగా విచారిస్తున్నాయి.

## తిరుమల పవిత్రతపై వైసీపీ కుట్రలు ఎంపీ పుట్టా మహేశ్ ఫైర్



**తూర్పుగోదావరి జిల్లా, జనవరి10:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ పవిత్రతను పాడు చేసే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. సాక్షి ఛానల్ విలేకరులే మద్యం సీసాలు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో అపవిత్ర కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు చెప్పడం సిగ్గుచేటని ఫైర్ అయ్యారు. మద్యం సీసాలు కొనుగోలు చేసిన జియో ట్యాగింగ్‌తో సహా ఆధారాలన్నీ ఉన్నాయని చెప్పుకొచ్చారు.లడ్డూను అపవిత్రం చేశారు.ఇవాళ(శనివారం) తూర్పుగోదావరి జిల్లాలో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మహేశ్ కుమార్. వైకుంఠ ఏకాదశిని తిరుమలలో ఎలాంటి చిన్న ప్రమాదం జరగకుండా నిర్వహించారని తెలిపారు. వైసీపీ నాయకులు భగవంతుడు దగ్గర కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జగన్ ప్రభుత్వం లడ్డూను అపవిత్రం చేసిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతిపక్ష పార్టీల బాధ్యత అని చెప్పుకొచ్చారు. వైసీపీ దేవాలయాలను రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం సరైనది కాదని పుట్టా మహేశ్ కుమార్ హితవు పలికారు.

## కిడ్నీ బాధితుల సంక్షమానికి అండగా కేశినేని ఫౌండేషన్ ముందడుగు



**ఎన్టీఆర్ జిల్లా, జనవరి10:** కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సరైన పోషణే అత్యంత కీలకమని టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఏ కొండూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కిడ్నీ బాధితులు, డయాలసిస్ పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఆర్డీఓ మాధురి, కూటమి నేతలు పాల్గొన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్థులకు నెల రోజులకు సరిపోయే విధంగా మరమరాలు, నువ్వుల ఉండలు, అటుకులు, జొన్న పిండితో చేసిన పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. కలెక్టర్ లక్ష్మీషా, ఆర్డీఓ మాధురితో కలిసి ఎంపీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడారు. పౌష్టికాహారం అందించడం ద్వారా చికిత్సకు తోడ్పాటుగా ఉండడంతో పాటూ ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెలా పౌష్టికాహారం పంపిణీ చేస్తామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

## ఏపీలో మరొకరికి కేబినెట్ హెూదా



**అల్లూరి సీతారామరాజు జిల్లా :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎస్ బొజ్జిరెడ్డికి కేబినెట్ హెూదా కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. కేబినెట్ హెూదాకు అనుగుణంగా జీతభత్యాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షమ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఏడాది మే నెలలోనే బొజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవి దక్కింది. ఆయనది అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం. బొజ్జిరెడ్డి టీచర్‌గా పనిచేశారు.. ఆ తర్వాత బీజేపీలో చేరి యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు రాష్ట్రంలో చాలా కీలకమైన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవి లభించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గతంలో ముగ్గురు నామినేటెడ్ పదవులు ఉన్నవా రికి కేబినెట్ హెూదా కల్పించిన సంగతి తెలిసిందే. వీరిలో ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్, ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌లకు కేబినెట్ హెూదా కల్పించారు. అలాగే వివిధ కార్పొరేషన్లు, బోర్డుల ఛైర్మన్‌ల జీతాలను కూడా నిర్ణయించిన సంగతి తెలిసిందే. 12 కార్పొరేషన్ల ఛైర్మన్‌లను ఎ కేటగిరీలో చేర్చగా.. మరో ఆరు సంస్థల ఛైర్మన్‌లను బీ కేటగిరీలో చేర్చారు. ఎ కేటగిరిలో ఛైర్మన్‌లకు నెలకు రూ.1.25 లక్షలతో పాటుగా అలవెన్సులు కలిపి రూ.2లక్షల77వేల500 వరకు జీతం ఉంటుంది. బీ కేటగిరీ ఛైర్మన్‌లకు నెలకు రూ.60వేల జీతంతో పాటుగా అలవెన్సులు కలిపి రూ.1,93,500 జీతం వరకు చెల్లిస్తారు.బొజ్జిరెడ్డిది అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం మండలం బోలగొంది. ఆయన కొండరెడ్డి అనే గిరిజనుడు. మొదట్లో గిరిజన సంక్షమ శాఖలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు.. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్‌లో కూడా కీలకంగా పనిచేశారు. 2009లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ తరపున రంపచోడవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం, బీజేపీకి కేటాయించాల్సిన నామినేటెడ్ పదవుల జాబితాలో భాగంగా, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవిని బొజ్జిరెడ్డికి కేటాయించింది. ఎస్టీ కమిషన్ సభ్యులుగా.. రంపచోడవరానికి చెందిన గొర్లె సునీత, కురుపాంకు చెందిన కద్రక మల్లేశ్వరరావు, పోలవరానికి చెందిన కాకి లక్ష్మ, అరకు వ్యాలీకి చెందిన సాయిరాం కిల్లో, గుంతకల్లుకు చెందిన పి.వెంకటప్పల్లి నియమించారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సహా సభ్యులు రెండేళ్ల పాటూ పదవిలో ఉంటారు.

## అపరభగీరథుడు చంద్రబాబు అతిపెద్ద దొంగ జగన్



**పెనుకొండ(అనంతపురం):** సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత అన్నారు. జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు.తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథ చేశారని మండిపడ్డారు.అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు

## పందేలకు పోలీసులు నో అయినా పందెంరాయుళ్లు సై



**అమలాపురం:** సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవుతోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'నై' అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పందేలు నిర్వహిస్తే ఉక్కు పాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు.

## కూటమిని బలహీనం చేయకండి



**పిఠాపురం :** పిఠాపురం పుణ్యక్షత్రం సాక్షిగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రత్యర్థులకు మరియు కూటమిలో చిచ్చు పెట్టాలని చూస్తున్న శక్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పీఠికాపుర సంక్రాంతి మహెూత్సవాలను' ప్రారంభించిన ఆయన, రాజకీయాల కంటే రాష్ట్ర అభివృద్ధి మరియు శాంతిభద్రతలకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక కూటమిని నిర్మించడం ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, దానిని విడగొట్టడం చాలా సులువని వ్యాఖ్యానించిన పవన్, తమ మధ్య విభేదాలు సృష్టించాలని చూసే వారి పట్ల ప్రజలు మరియు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు తన మధ్య అపారమైన అవగాహన ఉందని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా సమష్టి కృషేనని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగిన పవన్ కళ్యాణ్, వ్యవస్థలకు అతీతంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా వార్తల్లోకి రానివ్వని వారు, పిఠాపురంలో చిన్న సంఘటన జరిగినా కులాలు, మతాల రంగు పులుముతున్నారని మండిపడ్డారు. "నేను మెత్తగా కనిపిస్తున్నానని అనుకుంటు న్నారు, కానీ నా గట్టిదనం వాళ్లకు తెలియదు" అని వ్యాఖ్యానించిన పవన్, ప్రజల్లో వైషమ్యాలు సృష్టిస్తే పిఠాపురంలోనే ఉండి అరాచక శక్తులను ఏరివేస్తానని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాజకీయ విమర్శలను స్వీకరిస్తామని, కానీ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసుల ద్వారా కఠిన చర్యలు తప్పవని హితవు పలికారు. ప్రజలు కూడా పనిచేసే నాయకుల వెన్నంటి ఉండాలని, లేకపోతే మళ్లీ నియంతృత్వ పోకడలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పిఠాపురం నియోజకవర్గాన్ని కేవలం తన గెలిపించిన ప్రాంతంగానే కాకుండా, జనసేన పార్టీకి కేంద్ర స్థానంగా పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పార్టీ పరిపాలనా కార్యాలయం మంగళగిరిలో ఉన్నప్పటికీ, రాజకీయ ఆశయాలకు పిఠాపురమే దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభను పిఠాపురంలోనే నిర్వహిస్తామని ప్రకటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అంతేకాకుండా, పిఠాపురం ప్రాంతానికి ఉన్న యుద్ధ కళల చరిత్రను స్మరిస్తూ, తన సొంత ట్రస్ట్ ద్వారా ఇక్కడ మార్షల్ ఆర్ట్స్ మరియు గ్రామీణ కళలను ప్రోత్సహించేలా ఒక 'సమీకృత అకాడమీ'ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.మన సంస్కృతి మూలాలను కాపాడుకోవడమే ఈ సంక్రాంతి మహెూత్సవాల ముఖ్య ఉద్దేశమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రైతుల పండుగ అయిన సంక్రాంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ ప్రభుత్వం పక్షన ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, గతంలో తనను అడ్డుకోవాలని చూసిన వారు ఇప్పుడు వెనకడుగు వేశారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షమం మరియు సంస్కృతిని కాపాడుకుంటూనే, అరాచక శక్తులను అడ్డుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## అమరావతిని జగన్ ఎప్పుడూ వ్యతిరేకించలేదు




**అమరావతి, జనవరి10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మాణాల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అమరావతిలో అన్యాయం, అవినీతిపై ఎందుకు ప్రశ్నించకూడదు? అని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం) తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలనా వికేంద్రీకరణలో అమరావతిని వైసీపీ ప్రభుత్వం తక్కువ చేయలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో విశాఖపట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తాము చెప్పామని ప్రస్తావించారు.ప్రజాధనం వృథ కావొద్దు.పెద్ద భవనాల పేరుతో ఎందుకు బడ్జెట్ పెంచుతున్నారని ప్రశ్నించారు. ప్రజాధనం వృథ కాకూడదనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. అమరావతిపై అంత డబ్బు ఖర్చు చేయడం అవసరమా అని జగన్ అడిగారని గుర్తుచేశారు. అమరావతిపై జగన్ ప్రశ్నలకు ప్రభుత్వం ఎందుకు సమాధానం చెప్పడం లేదని నిలదీశారు. అమరావతి పేరుతో జగన్‌ను దూషిస్తున్నారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్‌పై ఎందుకు సమాధానం చెప్పడం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి..సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జగన్ అమరావతిలోనే ఇల్లు కట్టుకుని ఉంటున్నారని చెప్పారు. ఆయన ఎప్పుడూ దాపరికం లేకుండానే బయటకు వెళ్తుంటారని తెలిపారు. చంద్రబాబుకు ప్రతి వారం హైదరాబాద్ వెళ్లాల్సిన పనులు ఏమున్నాయని.. దానికి సమాధానం చెప్పకుండా జగన్ మీద మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు. జగన్ ప్రతి వారం అమరావతిలో ఎన్ని రోజులు ఉంటారో అందరికీ తెలుసునని, కొన్ని వ్యక్తిగత పనులు చూసుకోవాలనే ఉద్దేశంతోనే బెంగళూరుకు వెళుతుంటారని చెప్పారు. శ్రీశైలం నుంచి తెలంగాణ.. రోజుకు 9 టీఎంసీలు తీసుకుంటోందని.. 777 అడుగుల నుంచే తెలంగాణ నీళ్లు తోడుకుంటే రాయలసీమ ప్రయోజనాలు ఎలా అని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్‌కు మోటార్లు బిగిస్తే సరిపోతుందని సజ్జల పేర్కొన్నారు.

## వైసీపీ పాలనలో అవినీతికి సాక్ష్యం అదే: మంత్రి సుభాశ్




**అమరావతి, జనవరి 10:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైసీపీ పాలనలో భక్తి కేంద్రం నుంచి వ్యాపార కేంద్రంగా మార్చిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. దేవుడంటే భయం- భక్తి లేని వ్యక్తులను టీటీడీ ఛైర్మన్, సభ్యులుగా నియమించి దర్శనాలను కమర్షియల్‌గా మార్చిన దుస్థితి జగన్ హయాంలోనే జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు.ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎక్కడా అపశృతి జరగకుండా ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించడం కూటమి ప్రభుత్వ పరిపాలనకు నిదర్శమని మంత్రి వాసంశెట్టి వెల్లడించారు. కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి సిట్ విచారణలో బంగారం, నగదు సీజ్ కావడం వైసీపీ పాలనలో జరిగిన అవినీతికి సాక్ష్యమని అన్నారు. తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి విలేకరుల ద్వారా అల్లకల్లోలం సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ద్రాక్షరామం, కపిలేశ్వర ఆలయ ఘటనల్లోనూ శాస్త్రయుక్తంగా జరిగిన పునఃప్రతిష్ఠలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం వైసీపీ చేసిందని మంత్రి మండిపడ్డారు. తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడి వంటి కోట్ల రూపాయల అవినీతి పనులు జగన్ రెడ్డి హయాంలోనే జరిగాయని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఫీడ్ బ్యాక్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్ వంటి చర్యలతో భక్తుల భద్రత, ఆలయ పవిత్రతను కాపాడుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

# ఐపీఎల్‌తో మీకు పోలికా పీఎస్ఎల్‌లో రెండు కొత్త ఫ్రాంచైజీల విలువ రూ. 110 కోట్లు




ఢిల్లీ : నిత్యం బీసీసీఐతో కయ్యాలకు దిగే పాకిస్థాన్ క్రికెట్‌కు తమ స్థాయి ఏంటో మరోసారి తెలిసొచ్చింది. ఐపీఎల్‌కు తామేమీ తీసిపోమన్నట్టుగా వ్యవహరించే ఆ బోర్డు.. తాజాగా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో రెండు కొత్త ఫ్రాంచైజీ (సియాల్‌కోట్, హైదరాబాద్)లను అమ్మగా ఆ రెండింటికీ వచ్చిన బిడ్‌లు 12.75 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 114 కోట్లు) మాత్రమే. సియాల్‌కోట్ ఫ్రాంచైజీని 'ఓజెడ్ డెవలపర్స్' రూ. 58.38 కోట్లకు బిడ్ వేయగా హైదరాబాద్‌ను రూ. 55.57 కోట్లతో అమెరికా కంపెనీ ఎఫ్‌కేఎస్ గ్రూప్ దక్కించుకుంది. బిడ్‌లు ముగిసిన తర్వాత పీఎస్ఎల్‌పై ట్రోల్స్ వర్షం మొదలైంది. బీసీసీఐ, ఐపీఎల్‌తో పోల్చుకునే పీసీబీ.. రెండు ఫ్రాంచైజీలకు వచ్చిన మొత్తమెంతో చూసుకుని మాట్లాడాలని నెటిజన్లు హితవు పలికారు .హైదరాబాద్ ఫ్రాంచైజీ విలువ ఐపీఎల్‌లో రిషభ్ పంత్ (రూ. 27 కోట్లు), శ్రేయాస్ అయ్యర్ (రూ. 26.75) సాలరీలకు (ఇద్దరివి కలిపి రూ. 53.75 కోట్లు) దాదాపు సమానంగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో అమ్ముడైన టాప్-9 ప్లేయర్స్‌కు వచ్చినంత మొత్తంతో పాకిస్థాన్ రెండు ఫ్రాంచైజీలకు బిడ్ వేసిందని జోకులు పేల్చుతున్నారు. కాగా 2022లో బీసీసీఐ.. లక్నో, గుజరాత్ ఫ్రాంచైజీలకు బిడ్ వేసినప్పుడు ఆ రెండు రికార్డు ధరకు అమ్ముడయ్యాయి. గుజరాత్ ఫ్రాంచైజీ విలువ రూ. 5,625 కోట్లు కాగా లక్నో జట్టును సంజీవ్ గొయెంకా ఏకంగా రూ. 7,090 కోట్లు పెట్టి సొంతం చేసుకున్నారు.

# బంగ్లాదేశ్‌కు ఐసీసీ షాక్..ఇండియాలో




వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# డీక్లెర్క్ సిక్సర్ల మోత.. ఉత్కంఠ విజయంతో బోణీ కొట్టిన ఆర్సీబీ



డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ ఆరంభ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదిరే విజయం సాధించింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో నడినే డీక్లెర్క్(63 నాటౌట్) సిక్సర్ల మోతతో ముంబై ఇండియన్స్‌కు పరాభవం తప్పలేదు. 65కే సగం వికెట్లు కోల్పోయిన ఆర్సీబీని ఆదుకున్న ఈ సఫారీ చిచ్చరపిడుగు.. ఆఖరి ఓవర్లో 2 సిక్సర్లు, 2 ఫోర్లతో జట్టును ఒంటిచేత్తో గెలిపించింది. దాంతో.. ఓటమి ఖాయమనుకున్న మంధాన సేన అనూహ్యంగా 3 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌లో మాజీ ఛాంపియన్ శుభారంభం చేసింది. ఫినిషర్ నడినే డిక్లెర్క్(63 నాటౌట్) మెరుపులతో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌కు షాకిస్తూ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. భారీ ఛేదనను దూకుడుగా ఆరంభించిన ఆర్సీబీకి షబ్నం ఇస్మాయిల్ షాకిచ్చింది. ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన(18)ను ఔట్ చేసి తొలి వికెట్ అందించింది. కాసేపటికే నాట్ సీవర్ బ్రంట్ ఓవర్లో పెద్ద షాట్ ఆడిన గ్రేస్ హ్యారిస్(25) బౌండరీ లైన్ వద్ద షబ్నం చేతికి చిక్కింది. దాంతో.. 45కే ఓపెనర్లు డగౌట్ చేరారు. ఆ తర్వాత 9 పరుగుల వ్యవధిలోనే ఆర్సీబీ బ్యాటర్లు రీచా ఘోష్(6), దయలాన్ హేమలత(7), రాధా యాదవ్(1) ఔటయ్యారు. కీలక బ్యాటర్లు డగౌట్ చేరడంతో ఒత్తిడిలో కూరుకుపోయిన బెంగళూరును గెలుపు దిశగా నడిపించింది నడినే డీక్లెర్క్(63 నాటౌట్), అరుంధతి రెడ్డి(20 )తో కలిసి ఆరో వికెట్‌కు 50 రన్స్ జోడించింది. దాంతో.. ఆర్సీబీ 16 ఓవర్లకు 117 పరుగులు చేసిందినాట్ సీవర్ బ్రంట్ వేసిన 20వ ఓవర్లో తొలి రెండు బంతులకు ఒక్క రన్ రాలేదు. మూడో బంతిని డీక్లెర్క్ సిక్సర్‌గా మలిచింది, నాలుగో బంతిని ఫైన్ లెగ్‌లో బౌండరీకి పంపింది. ఐదో బంతిని స్టాండ్స్‌లోకి పంపిన ఫినిషర్ మ్యాచ్‌ను ఆర్సీబీ వైపు తిప్పింది. చివరి బంతికి రెండు రన్స్ అవసరం కాగా బౌండరీతో బెంగళూరును 3 వికెట్ల తేడాతో గెలిపించింది.సంజన, క్యారీ దంచేశారుమహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ తొలి మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ భారీ స్కోర్ కొట్టింది. టాపార్డర్ విఫలమైనా మిడిలార్డర్ బ్యాటర్లు సంజీవన సంజన(45) నికోల క్యారీ(40)లు దంచేశారు. వీరిద్దరూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లను ఉతికేస్తూ డెత్ ఓవర్లలో బౌండరీల మోత మోగించారు. దాంతో.. ఒక దశలో 120 దాటడమే గగనం అనుకున్న ముంబై అనూహ్యంగా 154 పరుగులు చేయగలిగింది.

# 2026లో రాగి బంగారం అవుతుంది




రాగి 2025లో పెట్టుబడిదారులకు మంచి లాభాలు అందించింది. గత సంవత్సరం డేటాను పరిశీలిస్తే, రాగి దాదాపు 60 శాతం గణనీయమైన రాబడిని అందించింది. జనవరి 6, 2026న ప్రపంచ మార్కెట్‌లో రాగి ధర పౌండ్‌కు 6.09 డాలర్లకు చేరుకుంది. ఇది ఒక సంవత్సరం క్రితం కేవలం 3.80 డాలర్లుగా ఉంది. అయితే జనవరి 9న అది స్వల్పంగా తగ్గి 5.84 డాలర్లకి చేరుకుంది. అయితే రాగి ర్యాలీ ఇంకా తగ్గలేదని ట్రెండ్ సూచిస్తుంది. మోతీలాల్ ఓస్వాల్ వెల్త్ మేనేజ్‌మెంట్ నుండి వచ్చిన ఇటీవలి నివేదిక ప్రకారం.. 2025 సంవత్సరం మొత్తం రాగికి ఒక వరం లాంటిది. ధరలు టన్నుకు దాదాపు 13,000 డాలర్లకు పెరిగాయి. ఎలక్ట్రిక్ వాహన () తయారీలో, డేటా సెంటర్ల విస్తరణకు రాగి ఎంతో కీలక. విద్యుత్ కేబుల్స్ నుండి ఆధునిక వాహన బ్యాటరీల వరకు దాని వినియోగం విపరీతంగా పెరిగింది. ఇంకా రక్షణ రంగంలో పెరుగుతున్న ఆర్డర్లు డిమాండ్‌ను పెంచాయి. అందుకే డిసెంబర్ 29న భారతదేశ వీజశలో రాగి ధరలు కిలోగ్రాముకు రూ.1,392.95 రికార్డు స్థాయికి చేరుకున్నాయి.ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ఐ మార్కెట్స్‌లో నిపుణుడు రాస్ మాక్స్‌వెల్ ప్రస్తుత పెరుగుదల రాగి లభ్యత తక్కువగా ఉందని స్పష్టంగా సూచిస్తుందని చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ ఇటీవల సుమారు 600,000 టన్నుల రాగిని కొనుగోలు చేసింది, ఇది ప్రపంచ సరఫరా గొలుసుపై ఒత్తిడిని పెంచింది. అంతర్జాతీయ రాగి అధ్యయన బృందం ఉదహరించిన గణాంకాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. 2026 నాటికి ప్రపంచం 150,000 టన్నుల రాగి లోటును ఎదుర్కొంటుందని అంచనా. నిల్వలు తగ్గుతూ ఉంటే స్వల్పకాలంలో ధరలు మరింత పెరుగుతాయి. రాగిలో పెట్టుబడి పెట్టడం అనేది స్టాక్స్ లేదా బంగారం కొనడం అంత సులభం కాదు. భారత దేశంలో ఇంకా రాగి జుఖీలు లేదా మ్యూచువల్ ఫండ్లు అందుబాటులో లేవు. ఇంకా బంగారం, వెండిలా కాకుండా మీరు భౌతిక దుకాణం నుండి రాగి నాణేలు లేదా బార్లను కొనుగోలు చేయలేరు. రిటైల్ పెట్టుబడిదారులకు ఏకైక మార్గం కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ), ఇక్కడ ఫ్యూచర్స్ ట్రేడింగ్ జరుగుతుంది. కానీ ఈ మార్గం ప్రమాదాలతో నిండి ఉంది. ఇక్కడ రాగి లాట్ సైజు 2.5 టన్నులు. అంటే ఒక్క ట్రేడ్‌కు కూడా లక్షల రూపాయల మార్జిన్ మనీ అవసరం. ఇది చిన్న పెట్టుబడిదారులకు ఉండదు. రాగిలో దీర్ఘకాలిక సంపాదన అవకాశాలు ఉన్నప్పటికీ 'రిస్క్ మేనేజ్‌మెంట్ల, కమోడిటీ మార్కెట్ సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకున్న వారికి మాత్రమే అని నిపుణులు స్పష్టంగా సలహా ఇస్తున్నారు.

# ఓ మిడిల్ క్లాస్ వ్యక్తి రూ. 10 కోట్లు సంపాదించడం సాధ్యమే అదెలాగో తెలుసా



ప్రతీ మధ్యతరగతి వ్యక్తికి సొంతింటి కల, ఓ బైక్ లేదా కారు.. ఇలాంటి కలలు ఉంటాయి. వాటిని నెరవేర్చుకునేందుకు సరైన ప్రణాళికలతో పొదుపు చేస్తే సరిపోతుందని బిజినెస్ నిపుణులు అంటున్నారు. ధనవంతులు కావాలనే ప్రతి ఒక్కరి కలను నిజం చేసుకోవడానికి, ముఖ్యంగా రిటైర్‌మెంట్ కోసం పది కోట్ల సంపదను సృష్టించుకునేందుకు సరైన పెట్టుబడి వ్యూహాల చాలా ముఖ్యమని అన్నారు. పెట్టుబడులు వీలైనంత త్వరగా ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడిని చూడొచ్చునని చెప్పారు. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ. 15 వేలు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్)లో 15 శాతం రాబడితో 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే, అతడి పోర్ట్‌ఫోలియో రూ. 1 కోటి అవుతుంది. ఈ పెట్టుబడిని మరో 15 సంవత్సరాలు.. అంటే మొత్తం 30 సంవత్సరాల పాటు కొనసాగిస్తే, పోర్ట్‌ఫోలియో విలువ రూ. 10.5 కోట్లకు చేరుతుందని బిజినెస్ నిపుణులు అంటున్నారు. ఇది వినడానికి అసాధ్యంగా అనిపించినా, ఏ క్యాలిక్యులేటర్‌లోనైనా ఇది స్పష్టంగా ఉంటుందన్నారు.ద్రవ్యోల్బణం అనేది మన నియంత్రణలో ఉండదు. పెట్టుబడి పెట్టడం, ఎంత కాలం పెట్టుబడి పెట్టాలి, ఎప్పుడు ప్రారంభించాలి లాంటివి మన నియంత్రణలో ఉంటాయి. గత 25 ఏళ్లలో భారత సెన్సెక్స్ స్టాక్ మార్కెట్ 16.2 శాతం రాబడిని ఇవ్వగా, మ్యూచువల్ ఫండ్స్ 70 నుంచి 100 రెట్లు పెరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. కనీసం 15-20 సంవత్సరాల పాటు మార్కెట్‌లో ఉంటే 12-15 శాతం రాబడి సాధించడం పెద్ద కష్టమేమీ కాదని చెప్పారు. పెట్టుబడులలో సమయం 'టైమ్ ఈజ్ మనీ' అనే రూల్ కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలి. అది గుర్తుపెట్టుకుంటే భవిష్యత్తులో టెన్షన్ లేని జీవితాన్ని గడపవచ్చు.

# ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్ అంటే ఏంటి వీటిని ఎలా ఇస్తారు




ప్రజలు తమ వ్యక్తిగత అవసరాలను తీర్చుకోవడానికి బ్యాంకుల నుండి వ్యక్తిగత రుణాలు తీసుకుంటారు. వ్యక్తిగత రుణాలు అన్‌సెక్యూర్డ్ రుణాలు. అటువంటి పరిస్థితిలో ఈ రుణాల వడ్డీ రేట్లు ఇతర రుణాల కంటే కూడా ఎక్కువగా ఉంటాయి. అలాగే ఇది అన్‌సెక్యూర్డ్ రుణం. అందుకే బ్యాంకులు కస్టమర్ ఆదాయం, క్రెడిట్ స్కోర్, ఇతర అర్హతలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే రుణాలు ఇస్తాయి. కానీ చాలా బ్యాంకులు కస్టమర్లకు ప్రీ-అప్రూవ్డ్ వ్యక్తిగత రుణాలను ఇస్తాయి. ఇప్పుడు ఇది ప్రీ-అప్రూవ్డ్ వ్యక్తిగత రుణం ఎందుకు? బ్యాంకులు దీన్ని ఎందుకు ఇస్తాయి? పూర్తి వివరాలు తెలుసుకుందాం..ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్ అనేది కస్టమర్ బ్యాంకు నుండి రుణం పొందాల్సిన అవసరం లేని రుణం. ఈ రుణంలో బ్యాంకులు కస్టమర్‌కు రుణాన్ని అందిస్తాయి. ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఎందుకంటే కస్టమర్ రుణం ఆమోదం పొందడానికి కష్టపడాల్సిన అవసరం లేదు. తక్కువ డాక్యుమెంటేషన్, తక్కువ ప్రక్రియతో రుణం అందుబాటులో ఉంటుంది.బ్యాంకులు ముందస్తు అనుమతి పొందిన వ్యక్తిగత రుణాలను ఎందుకు అందిస్తాయి?మంచి క్రెడిట్ స్కోరు, మంచి ఖాతా బ్యాలెన్స్, లావాదేవీ చరిత్ర ఉన్న కస్టమర్లకు బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లను ఇస్తాయి. ఇటువంటి ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లలో కస్టమర్ రుణాన్ని తిరిగి చెల్లిస్తారని బ్యాంకులు నమ్మకంగా ఉంటాయి. ప్రజలకు రుణాలు ఇవ్వడం వల్ల బ్యాంకు వ్యాపారం పెరుగుతుంది. వారు కొత్త కస్టమర్లను కనుగొనవలసిన అవసరం ఉండదు. కానీ ఉన్న కస్టమర్లకు రుణాలు ఇవ్వడం ద్వారా సంపాదించవచ్చు. బ్యాంకులు తమ అర్హత కలిగిన కస్టమర్లకు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లను ఇస్తాయి.వ్యక్తిగత రుణం తీసుకునేటప్పుడు జాగ్రత్త:చాలా సార్లు ఒక కస్టమర్ కు డబ్బు అవసరం అవుతుంది. అలాగే బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లు అందిస్తున్నప్పుడు, కస్టమర్ ఎటువంటి ఆలోచన లేకుండా రుణం తీసుకుంటారు. కస్టమర్ సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం, రుణం అన్ని నిబంధనలు, వడ్డీ రేట్లను జాగ్రత్తగా అర్థం చేసుకోవడం, చదవడం చాలా ముఖ్యం. ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్ తీసుకోవడానికి ఎప్పుడూ తొందరపడకండి.చాలా సార్లు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్‌లో మంచి ఆఫర్ వస్తే కొంతమంది అవసరం లేకపోయినా రుణం తీసుకొని, ఆ రుణ మొత్తాన్ని ఆహారం, ప్రయాణం, సెలవుల కోసం ఖర్చు చేస్తారు. వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నందున రుణం తీసుకోకండి. మీరు ఈ రుణంపై అధిక వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది.

# మన 'శంకరవరప్రసాద్‌గారు' టికెట్ రేట్లు పెరిగాయ్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'మన శంకరవరప్రసాద్‌గారు'. పక్కా ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో నయనతార కథనాయిక. విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన కంటెంట్ అభిమానులకు తెగ నచ్చేసింది. ట్రైలర్ తో పాటు పాటలు కూడా సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అన్ని హంగులు పూర్తి చేసుకున్న మన శంకరవం ప్రసాద్ గారు సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రిలీజ్ కు ఒక్క రోజు ముందు అంటే జనవరి 11న మెగా మూవీ స్పెషల్ ప్రీమియర్స్ పడనున్నాయి. ఈ షో టికెట్ ధరను రూ.500గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించారు. రాత్రి 8గంటల నుంచి 10 గంటల మధ్య ఈ ప్రీమియర్స్ షో ను ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇక జనవరి 12వ తేదీ నుంచి పది రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునేందుకు ఏపీ సర్కార్ అవకాశం కల్పించింది. అలాగే, రోజుకు 5 షోలకు కూడా అనుమతి ఇచ్చింది. అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేథఅబశ్రీశ్రీరిన్ థ్రెసా, అభినవ్ గోమఠం, సచిన్ ఖేద్కర్, శరత్ సక్సేనా, హర్షవర్ధన్, రఘుబాబు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. భీమ్స్ స్వరాలు సమకూర్చారు.

# టాక్సిక్ణ టీజర్ వివాదం







రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న భారీ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీసింది. యశ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ టీజర్‌లోని ఒక ఇంటిమేట్ సీన్ ఇప్పుడు సినిమాకన్నా పెద్ద వివాదంగా మారింది. యాక్షన్, గ్యాంగ్‌స్టర్ షేడ్స్‌తో రూపొందిన టీజర్‌లో హీరో లుక్ ఆకట్టుకున్నప్పటికీ, ఒక బోల్డ్ విజువల్ మాత్రం నెటిజన్ల దృష్టిని పూర్తిగా ఆకర్షించింది. టీజర్‌లో బయట కాల్పుల శబ్దాలు వినిపిస్తుండగా, కారులో యశ్ పాత్ర ఒక యువతితో సన్నిహితంగా ఉన్నట్లు చూపించిన సన్నివేశం కొందరికి అభ్యంతరకరంగా అనిపించగా, మరికొందరు దాన్ని కథన శైలిలో భాగంగా చూస్తున్నారు. ఈ సీన్‌పై విమర్శలు చెలరేగడంతో దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ చివరకు స్పందించారు. అయితే ఆమె స్పందన సాధారణంగా కాకుండా వ్యంగ్య ధోరణిలో ఉండటం ఆసక్తికరంగా మారింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా ఆమె స్పందిస్తూ, సమాజం ఇప్పటికీ మహిళల ఆనందం, వారి సమ్మతి, స్వేచ్ఛ వంటి అంశాలపై చర్చల దశలోనే ఉందని వ్యాఖ్యానించారు. ఈ చర్చలన్నింటి మధ్య తాను మాత్రం ప్రశాంతంగా ఉన్నానని పేర్కొనడం ద్వారా విమర్శలకు పరోక్షంగా సమాధానం ఇచ్చారు. ఆ సీన్‌ను కేవలం శృంగార దృశ్యంగా కాకుండా, మహిళల అనుభవాలు, వారి ఎంపికలను ప్రతిబింబించే కోణంలో చూడాలని ఆమె సంకేతాలిచ్చినట్టుగా భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ బహిరంగంగా ప్రశంసలు కురిపించగా, సోషల్ మీడియాలో మాత్రం భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నెటిజన్లు గతంలో మహిళల చిత్రణపై గట్టిగా మాట్లాడిన గీతూ ఇప్పుడు తన సినిమాల్లో అదే తరహా సన్నివేశాలను చూపించడం ద్వంద్వ వైఖరిగా అభివర్ణిస్తున్నారు. మరోవైపు, ఇది పెద్దల కోసం రూపొందిస్తున్న సినిమా అని, దర్శకురాలి సృజనాత్మక స్వేచ్ఛను అర్థం చేసుకోవాలని ఆమెకు మద్దతుగా నిలిచేవారూ ఉన్నారు. యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫార్మ్‌లలో కూడా ఈ అంశంపై వేడి వాదనలు సాగుతున్నాయి. ఒక వర్గం మాత్రం ఇలాంటి సన్నివేశాలను వేర్వేరు ఇండస్ట్రీల్లో వేర్వేరు రీతుల్లో చూడటం సరికాదని ప్రశ్నిస్తోంది. సందర్భం, కథనం ఆధారంగా సినిమాను అర్థం చేసుకోవాలని వారు అభిప్రాయపడుతున్నారు. ఇక 'టాక్సిక్ణ సినిమా విషయానికి వస్తే, ఇది ఒక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోంది. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో యశ్ సరసన నయనతార, హుమా ఖురేషి, కియారా అద్వానీ, తారా సుతారియా వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంది





మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథనాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ‌ా డైరెక్టర్ కిషోర్ తిరుమల గారితో ముందు ఒక ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన ఇది కుదరలేదు. తర్వాత 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కథ చెప్పారు. కథ విన్నప్పుడే ఇందులో మోడ్రన్ గర్ల్ పాత్ర చేయాలని అనుకున్నాను. ఆయన కూడా అదే పాత్రకి అనుకున్నానని చెప్పారు. నా సామిరంగతో పోల్చుకుంటే ఇది కంప్లీట్ గా డిఫరెంట్ క్యారెక్టర్. ఖచ్చితంగా నా కెరీర్ లో చాలా కొత్తగా వుంటుంది. ఇందులో నా పాత్ర పేరు మానస శెట్టి. ఇప్పుడున్న అమ్మాయిలు రిలేట్ అయ్యే క్యారెక్టర్. రవితేజ గారి ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. అందులోనూ నాకు తెలుగు అంతగా రాదు. అయితే డైరెక్టర్ గారు చాలా సపోర్ట్ చేశారు. ఆయన చాలా సెన్సిబుల్ డైరెక్టర్. మా పాత్రలని చాలా జాగ్రత్తగా డిజైన్ చేశారు. కాస్ట్యూమ్స్ విషయంలో కూడా చాలా కేర్ తీసుకున్నారు. డైరెక్టర్ గారు నా క్యారెక్టర్ చాలా అందంగా చూపించారు. కమర్షియల్ సినిమాల్లో హీరోల పాత్రల్లో ఎలాంటి తప్పులు కనిపించవు. కాకపోతే ఇప్పుడు కథల్లో చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి క్యారెక్టర్ లో ఏదో ఒక తప్పు, లేదా లోపం వుంటుంది. అలాంటి పాత్రలని చూడటానికి ఆడియన్స్ ఆసక్తి చుపిస్తున్నారు. ఇప్పుడున్న రిలేషన్షిప్స్ లో చాలా కాన్ఫ్లిక్ట్స్ వున్నాయి. అలాంటి అంశాలని దర్శకుడు అద్భుతంగా అందరూ రిలేట్ అయ్యేలా హ్యాండిల్ చేశారు. రవితేజ గారు అద్భుతమైన పెర్ఫార్మర్. ఫన్ ఎమోషన్ అద్భుతంగా పండించారు. ఆయనతో కలసి పని చేయడం చాలా అది చాలా మంచి నవ్వులు పంచే క్యారెక్టర్. రవితేజ గారు, సునీల్ గారు, వెన్నెల కిషోర్, సత్య అందరూ కూడా అద్భుతమైన కామెడీ టైమింగ్ వున్న నటులు. వాళ్ళ టైమింగ్ ని మ్యాచ్ చేయడం ఛాలెంజ్ గా అనిపించింది. నా ప్రతి సినిమా డిఫరెంట్ గా వుండాలని అనుకుంటాను, ఈ సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఖచ్చితంగా కొత్తదనం ఫీలౌతారు. సుధాకర్ చెరుకూరి గారు ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. అన్ని రకాలుగా సపోర్ట్ చేశారు. ఈ సినిమా కోసం స్పెయిన్ లో షూట్ చేశాం. సినిమా విజువల్ గా చాలా రిచ్ గా వుంటుంది. ఇందులో మాస్ సాంగ్ చేసినప్పుడు చిరంజీవి గారు సెట్స్ లోకి రావడం మెమరబుల్ ఎక్స్ పీరియన్స్. ప్రస్తుతం విశ్వంభర, సర్దార్ 2 చిత్రాలు చేస్తున్నాను. అలాగే 'అది నా పిల్లరా' అనే మరో సినిమా చేస్తున్నాను. కెరీర్ బిగినింగ్ లోనే బిగ్ స్టార్స్ తో కలిసి పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అని పేర్కొంది. ఇక మరో హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ‌ా' డైరెక్టర్ కిషోర్ తిరుమల గారు ఈ కథ చెప్పాగానే నచ్చింది. ఈ కథ వినగానే ఇందులో వైఫ్ క్యారెక్టర్ బాలామణి పాత్ర చేయాలని అనుకున్నాను. ఎందుకంటే అప్పటికే రవితేజ గారి సినిమాలో ఒక మోడరన్ అమ్మాయి పాత్ర చేశాను. బాలామణి పాత్ర అయితే నాకు కోసమే అనుకోవడం ఆనందంగా అనిపించింది. కథ చెప్పిన తర్వాత ఇందులో హీరో రవితేజ అని చెప్పడం ఇంకా ఆనందాన్ని ఇచ్చింది. రవితేజ గారితో ఇది నా రెండో సినిమా. ఆయన వర్క్ చేయడం ఎప్పుడూ ఆనందంగా వుంటుంది. ఇందులో నాది వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ క్యారెక్టర్. డైరెక్టర్ కిషోర్ క్యారెక్టర్ చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. బాలామణి పాత్రలో కనిపించడం కొత్త ఎక్స్ పీరియన్స్. కాస్ట్యూమ్స్ విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. క్యారెక్టర్ కి తగ్గట్టు కలర్స్ ఎంచుకోవడం జరిగింది. అలాగే పాటల్లో మంచి కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ కనిపిస్తాయి. విజువల్స్ అన్నీ వైబ్రెంట్ గా వుంటాయి. అమ్మాయిలందరూ రిలేట్ అవుతారు. ఈ సినిమాలో ఒక సర్ప్రైజ్ ఎలిమెంట్ వుంది. అది మీరు సినిమాలోనే చూడాలి. డైరెక్టర్ గారు ప్రతిది నటించి చూపిస్తారు. ఆయన డైలాగ్స్ కూడా చాలా యునిక్ గా వుంటాయి. ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుంది. కామెడీ చాలా సెన్సిబుల్ గా వుంటుంది. ఇందులో డ్యాన్స్ నెంబర్స్ కూడా అందరూ మాట్లాడుడుతున్నారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇందులో మా ఇద్దరి పర్ఫార్మెన్స్ ఎనర్జిటిక్ గా వుంటుంది. ఈ మూవీ జర్నీలో నేను ఆషిక చాలా మంచి ఫ్రండ్స్ అయ్యాం. మా మధ్య మంచి బాండింగ్ వుంది. నేను చిన్నప్పటి నుంచి చెన్నై లో గ్రాండ్ పేరెంట్స్ తో కలసి సెలబ్రేట్ చేసుకుంటాను' అని అంది.

# అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా



పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలతో పాపులర్ అయ్యింది అందాల ముద్దుగుమ్మ దివి. మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాలో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత బిగ్ బాస్ గేమ్ షోలో ఛాన్స్ అందుకుంది. బిగ్ బాస్ షోలో ఈ అమ్మడు తన ఆటతో ఆకట్టుకుంది. అలాగే ఈ అమ్మడు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత దివికి వరుస అవకాశాలు వస్తాయని అంతాఅనుకున్నారు కానీ అలా జరగలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాతో బిజీగా గడుపుతుంది. కాగా గతంలో దివి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకుంది. మహేష్, పవన్ కళ్యాణ్ అలా.. ప్రభాస్ ఇలా..! స్టార్ హీరోల గురించి ప్రభాస్ శ్రీను ఏమన్నారంటేఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో నటి దివి తన గత ప్రేమకథ గురించి, అది బ్రేకప్ కావడానికి గల కారణాలను పంచుకుంది. బీటెక్, ఎంటెక్ చదువుకునే రోజుల్లో మొదలైన ఆ ప్రేమ బంధం ఆనందంగా, అన్యోన్యంగా సాగిందని దివి తెలిపింది. ఇరువురి కుటుంబాలు వారి పెళ్లికి అంగీకరించారు కూడా. కానీ అదే సమయంలో ఒక విషాదకర ఘటన వారి జీవితాలను ఊహించని మలుపు తిప్పిందని ఆమె తెలిపింది. దివి ప్రియుడి తమ్ముడు ఆకస్మికంగా మరణించడం వారి బంధంపై తీవ్ర ప్రభావం చూపింది. ఆ సమయంలో తన ప్రియుడు ఊరిని వదిలి హైదరాబాద్ రాలేకపోవడం ఒక కారణమైతే, దివి లాంటి హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన అమ్మాయిని తన ఊరిలో బంధించడం కరెక్ట్ కాదని అతను భావించాడని దివి తెలిపింది. భవిష్యత్తులో దివి కష్టపడకూడదని అతను బ్రేకప్ నిర్ణయం తీసుకున్నాడని దివి తెలిపింది.ఆ టైంలో చనిపోతా అనుకున్నా.. ఆయనే సాయం చేశారు.. ఎమోష్నలైన పోసాని ఆ సమయంలో తన ప్రియుడు అడిగి ఉంటే, అన్ని వదిలిపెట్టి ఊరికి వెళ్లేదాన్నని దివి చెప్పుకొచ్చింది. ఈ సంఘటన తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, తన ప్రియుడి తమ్ముడు తన కళ్ల ముందే మలేరియా బారిన పడి మరణించాడని దివి తెలిపింది. తన లవర్ తమ్ముడు చనిపోయిన సమయంలో.. న్ని చూసుకున్నాను అని తెలిపింది. పెళ్లికాని ఇంటి బయటే కూర్చుని దివి ఎమోషనల్ అయ్యింది. ప్రస్తుతం తన మాజీ ప్రియుడు పెళ్లి చేసుకుని సంతోషంగా ఉన్నాడని, అతడి భార్య చాలా మంచిదని, పిల్లలు కూడా ఉన్నారని దివి ఆనందం వ్యక్తం చేశారు. తమకి నచ్చిన వాళ్ళు సంతోషంగా ఉంటే లైఫ్ బాగుంటుందని తెలిపింది. నా బాయ్‌ఫ్రెండ్ కానీ, నా లవర్ కానీ, నా పెళ్లైన హస్బెండ్ కానీ నాకు కావాల్సిన క్వాలిటీ ఏదంటే హి షుడ్ బి మై బెస్ట్ ఫ్రెండ్. ఏదైనా చెప్పుకోగలగాలి. నాకు కడుపునొప్పి వస్తుంది, లేదా నాకు ఇలా ఉంది, నాకు అలా ఉంది అంటే తను అర్థం చేసుకోగలగాలి. అలాంటి పర్సన్ అయితే చాలు నాకు అని చెప్పుకొచ్చింది దివి.


# అందుకే జబర్దస్త్ వదిలేశా

## నాకు ఇల్లు ఇప్పించింది ఆయనే



జబర్దస్త్ కామెడీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన కమెడియన్స్ లో రచ్చ రవి ఒకరు. ఎన్నో రకాల స్కిట్స్ చేసి నవ్వులు పూయించాడు రవి. జబర్దస్త్ తో పాటు పలు టీవీ షోల్లోనూ కనిపించి మెప్పించాడు. ఇన్నాళ్లు బుల్లితెరపై సందడి చేసిన రచ్చ రవి.. ఇప్పుడు వరుసగా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటున్నాడు. తనదైన కామెడీ, పంచ్ డైలాగ్స్, నటనతో కమెడియన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు రచ్చ రవి. బలగం సినిమాలో ఆగుతావా రెండు నిమిషాలు అంటూ అతను చెప్పిన డైలాగ్ ఎంతగా పాపులర్ అయ్యిందో చెప్పక్కర్లేదు. ప్రస్తుతం తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటూ ఇండస్ట్రీలో బిజీ నటుడిగా మారుతున్నాడు. ఇటీవలే అఖండ 2, ఛాంపియన్ సినిమాలోనూ నటించాడు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్‌టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషిస్తూ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో రచ్చ రవి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చిరంజీవి గారికి వీరాభిమాని అయిన రచ్చ రవి, ఇంట్లో నుండి పారిపోయి సినిమా రంగంలోకి వచ్చానని తెలిపాడు. తన కెరీర్ తొలినాళ్లలో బ్రహ్మానందం గారిని కలిసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. బ్రహ్మానందం గారు తన ఇంటిని వాస్తు ప్రకారం చూసి ఇప్పించారని, అది తన జీవితంలో ఒక మలుపు అని రవి పేర్కొన్నారు.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు.ఆర్థికంగా ఎప్పుడూ ఇబ్బందులు పడే స్థాయికి రాలేదని ఆయన అన్నాడు. జబర్దస్త్ నుండి బయటకు రావడానికి గల కారణాలను వివరిస్తూ, మల్లెమాలలో ఎవరూ శాశ్వతం కాదని, మల్లెమాల మాత్రమే శాశ్వతం అని రవి అన్నారు. టీమ్ లీడర్ గా వచ్చే రెమ్యూనరేషన్ సరిపోక, సినిమా వైపు వచ్చానని పరోక్షంగా తెలియజేశారు. మల్లెమాల డబ్బులతో కాకుండా, సినిమా డబ్బులతోనే ప్లాట్ కొనుగోలు చేశానని రచ్చ రవి స్పష్టం చేశారు. జీవితం అంటే ఏమిటో నేర్చుకున్నానని, తన ఆర్థిక మూలాలు చాలా చిన్నవని, తండ్రి చిన్న డ్రైవరు, తల్లి ఇంట్లో ఉంటుందని చెప్పుకొచ్చాడు.

# ఆ హీరోని చూడగానే కన్నీళ్లు పెట్టుకున్నా



సినిమాలతో పాటు సీరియల్స్ చాలా మంది గుర్తింపు తెచ్చుకుంటున్నారు. చాలా మంది సినిమాలతో పాటు సీరియల్స్ లోనూ గురింపు తెచ్చుకున్నారు నటి సుజిత. చూడటానికి అచ్చం మీరాజాస్మిన్ లా ఉంటుంది ఈ నటి. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, సుజిత చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం చిత్రంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు. ఈ చిత్రం ఐదు భాషల్లో రీమేక్ అయ్యింది. ఈ ఐదు భాషల్లోనూ ఆమె, బాబు ఆంటోనితో కలిసి నటించారని ఆమె తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ఆనందాన్నిచ్చిన చిత్రమని సుజిత అన్నారు. హిందీలో హత్యా చిత్రంలో గోవిందాతో కలిసి నటించినప్పటి జ్ఞాపకాలు ఆమెకు ఇంకా గుర్తున్నాయని, ఆ సమయంలో తన వయస్సు దాదాపు నాలుగైదు సంవత్సరాలే అని సుజిత గుర్తుచేసుకున్నారు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్‌సుజిత తన బాల్యం నుండి దాదాపు మూడు దశాబ్దాలుగా సినీ, టీవీ పరిశ్రమలలో కొనసాగుతున్నారు. జై చిరంజీవ చిత్రంలో చిరంజీవికి చెల్లి పాత్రలో నటించే అవకాశం వచ్చినప్పుడు ఆమె ఎంతో సంతోషించారని తెలిపారు. చిత్రీకరణ మొదటి రోజు, చిరంజీవిని చూడగానే ఆమె కళ్లల్లో నీళ్లు వచ్చాయని, చిరంజీవి ఆమెను ఆప్యాయంగా హత్తుకున్నారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో పసివాడి ప్రాణంలో నటించిన తన చిన్ననాటి ఫోటోలు తన ఇంట్లో ఉన్నాయని చిరంజీవి చెప్పడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని సుజిత గుర్తుచేసుకున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794